teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 193 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 9 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## యాదాద్రి ఆలయంలో సీఎం రేవంత్ పూజలు

ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్షా.. కీలక నిర్ణయం 2





## వైద్య పరికరాల పరిశ్రమ కోసం కొత్త పథకం

**భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది: కేంద్ర మంత్రి జేపీ నడ్డా**

న్యూ ఢిల్లీ, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ రోజు న్యూఢిల్లీలో వైద్య పరికరాల పరిశ్రమను బలోపేతం చేసే పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ, ఈ పథకం గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, దాని ప్రభావం అపారంగా

మిగతా 2 లో



# తెలంగాణ గ్రూప్-1 మరోసారి రద్దు..?

## నోటిఫికేషన్ జారీ అనంతరం మూడు మార్పులు

## నిబంధనలు ప్రక్రియ మధ్యలో మారిస్తే చెల్లదు : సుప్రీంకోర్టు

**"తెలంగాణ గ్రూప్-1 మరోసారి రద్దు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నో వివాదాల మధ్య ఇటీవలే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించగా తాజాగా మరో మూడు అంశాలు వివాదాస్పదమయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ మొదలైన తర్వాత నిబంధనలు మార్పులు కుదరదంటూ సుప్రీంకోర్టు తేల్చి చెప్పడం తెలంగాణలో సంచలనం రేపుతోంది.**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): రిక్రూట్మెంట్‌కు ముందే నిబంధనలు సిద్ధం చేసి, ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఉద్యోగ అర్హత ప్రమాణాలను నియామక ప్రక్రియ మధ్యలో మార్చకూడదని, అలా మారిస్తే నోటిఫికేషన్

మిగతా 2 లో



## ట్విట్టర్ వేదికగా కనకపు సింహాసనమున శునకము సుమతీ శతకం

**సీఎంకి సరిగ్గా సరిపోతుందని హరీష్ రావు విమర్శలు**

**ఎక్స్ (ట్విట్టర్) లో సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ట్వీట్**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా శుక్రవారం సుమతీ శతకం పద్యం రాసుకొచ్చారు. 'కనకపు సింహాసనమున, శునకము కూర్చుండ బెట్టి శుభలగ్నమునం, దొనరగ బట్టము కట్టిన, వెనుకటి గుణమేల మాను

మిగతా 2 లో



## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష తేదీ ఖరారు

**మే 25న నిర్వహించనున్న పరీక్ష**

న్యూ ఢిల్లీ, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష మే 25, 2025న నిర్వహించబడుతుంది. ఎఏడి, ఎన్ఏ పరీక్ష (I) ఏప్రిల్ నెలలో నిర్వహించబడుతుంది. యూపీఎస్సీ విడుదల చేసిన సవరించిన వార్షిక పరీక్షల క్యాలెండర్‌లో అన్ని

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ యాక్టివ్ సీఎం

**రోజుకో అంశాన్ని ప్రస్తావిస్తూ మళ్ళీ దాని ఊసెత్తడం లేదు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో చిట్ చాట్ లో పాల్గొన్న బండి కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ యాక్టివ్ సీఎం అన్నారు. ఇరు పార్టీలు

మిగతా 2 లో



## కుటుంబ సర్వే పేరుతో ఫ్రాడ్ లింక్స్

**ఆన్‌లైన్‌లో ఫ్రాడ్స్ లింక్ చక్కర్లు**

**హెచ్చరిస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ ఫోర్స్ పోలీసులు**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా సైబర్ ఫ్రాడ్స్ ఎక్కువైపోయాయి. సైబర్ నేరగాళ్లు ఒక్క చిన్న లింక్ సాయంతో లక్షలు, కోట్లు కొట్టేస్తున్నారు. అలాంటి ఓ ఫ్రాడ్ లింక్ ఇప్పుడు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోందని హెచ్చరిస్తున్నారు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ ఫోర్స్ పోలీసులు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో చెబుతున్న దాని ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 6 నుంచి ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేని టార్గెట్‌గా

మిగతా 2 లో

## ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా శ్రీకారం

**జూన్2 నాటికి ఫస్ట్‌ఫేజ్ పూర్తి**

**ఎంఈఐఎల్ డైరెక్టర్ రవి పి. రెడ్డి**

రంగారెడ్డి జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి మేఘా ఇంజినీరింగ్ సంస్థ శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేటలోని నెట్ జీరో వ్యాలీలో ఎంఈఐఎల్ డైరెక్టర్ రవి పి. రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో






## మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటే బుల్డోజర్లు ఎక్కిస్తాం

**ప్రాజెక్టును విషయంలో తగ్గేదే లేదు : సీఎం రేవంత్ రెడ్డి**

**రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైన రేవంత్ వ్యాఖ్యలు**

హైదరాబాద్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటే బుల్డోజర్లు ఎక్కించి మరీ ప్రాజెక్టు చేపడుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మూసీని అడ్డుకుంటే కుక్కచావు తప్పదని సీఎం చెప్పారు. ఈ పాదయాత్ర ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా జనవరిలో

మిగతా 2 లో

## సీజేఐ డీవై చంద్రచూడ్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం వీడ్కోలు

**నవంబర్ 8తో ముగిసిన చంద్రచూడ్ పదవీకాలం**



న్యూ ఢిల్లీ, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా డీవై చంద్రచూడ్ రెండు సంవత్సరాలు సేవలు అందించారు. సీజేఐ చంద్రచూడ్ 2022 నవంబర్ 8 నుంచి

మిగతా 2 లో

## ఎమ్మెల్యేల పిరాయింపు కేసు విచారణ వాయిదా

**నవంబర్ 11కు వాయిదావేస్తూ హైకోర్టు నిర్ణయం**



హైదరాబాద్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు విచారణను తెలంగాణ హైకోర్టు నవంబర్ 11కు వాయిదా వేసింది. శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ పై సీజే


మిగతా 2 లో

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సబ్ కమిటీ

**ఏర్పాటు చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ సర్కారు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో ప్రభుత్వ

మిగతా 2 లో



## పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

**ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 18 వరకు గడువు**

హైదరాబాద్, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల విభాగం శుక్రవారం (నవంబర్ 08) విడుదల చేసింది. ఈ ఏడాది టెన్త్ చదువుతున్న విద్యార్థులతో

మిగతా 2 లో

# తెలంగాణ గ్రూప్-1 మరోసారి రద్దు..?

**మొదటి పేజీ తరువాయి**

చెల్లదని తెలిపింది. అయితే తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత నియామకాలకు మూడు మార్పులు చేయడంతో మరోసారి రద్దు అయ్యే అవకాశం ఉందంటూ విద్యావేత్తలు.. నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**స్పోర్ట్స్, ఎస్టీ, ట్రాన్స్ జెండర్ రిజర్వేషన్**

ఈ మేరకు మొదటిది స్పోర్ట్స్ కేటగిరికి సంబంధించి ఇంటర్నేషనల్ స్థాయిలో పాల్గొన్న వారే ఉద్యోగానికి అర్హులని టీజీపీఎస్సీ నోటిఫికేషన్ లో పేర్కొంది. కానీ అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు లేకపోవడంతో ఇప్పుడు నేషనల్ వాళ్లకు సౌలభ్యం కల్పించింది. దీంతో సుప్రీం కోర్టు తీర్పు ఇందుకు విరుద్ధంగా ఉండటంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. రెండోవది ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చారు. నోటిఫికేషన్ లో ప్రస్తావించని ఎస్టీ రిజర్వేషన్ ఇప్పుడు తెరపైకి తీసుకురావడం చర్చనీయాంశమైంది. మూడోవది ట్రాన్స్ జెండర్ రిజర్వేషన్. ఉద్యోగాల్లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పించబోతున్నట్లు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వివాదాస్పదమయ్యే అవకాశం ఉంది. ఈ మూడు నోటిఫికేషన్ కు విరుద్ధంగా ఉండటంతో గ్రూప్-1 కు



అడ్డంకులున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు అనుగుణంగానే**

ఇక రిక్రూట్మెంట్ ప్రక్రియ మొదలుకావడానికి ముందే నియమ నిబంధనలు కచ్చితంగా ఉండాలని సుప్రీంకోర్టు తెలిపింది. నోటిఫికేషన్ రిలీజ్ చేసిన తర్వాత వాటిని మార్చడానికి వీల్లేదని స్పష్టం చేసింది. నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బంది పెట్టకూడదని, నియామక ప్రక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదని తెలిపింది. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. రూల్స్ ఏకపక్షంగా కాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు అనుగుణంగా ఉండాలి'అని పేర్కొంది. ఇక సుప్రీం కోర్టు తాజా ఆదేశాలు, తెలంగాణ ప్రభుత్వం మార్పులు చేయడంపై అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు.

## యాదాద్రి ఆలయంలో సీఎం రేవంత్ పూజలు





యాదాద్రి భువనగిరి, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. యాదాద్రి ఆలయ అభివృద్ధిపై అధికారులతో ఆయన సమీక్షించి కీలక నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు ఏర్పాటు చేయాడానికి ప్రభుత్వం నిర్ణయంచుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్న సీఎం అధికారులను ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట బోర్డు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని కూడా వాడుకోవాలని ఆయన చెప్పారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నాటికి విమాన గోపురానికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని కోరారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాల్సిందేనని.. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## కుటుంబ సర్వే పేరుతో ఫ్రాడ్ లింక్స్

**మొదటి పేజీ తరువాయి**

చేసుకున్న కొందరు సైబర్ నేరగాళ్లు కుటుంబ సర్వే పేరుతో ఫ్రాడ్ లింక్స్ పంపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి లింక్స్ నిజమే అనుకుని క్లిక్ చేస్తే మీ ఖాతాలు ఖాళీ అవడం ఖాయం అని వార్నింగ్ ఇస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా కుటుంబ సర్వే పేరుతో కాల్స్ చేసి ఓటీపీలు అడిగినా ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పొద్దని సూచిస్తున్నారు. అధికారులే నేరుగా ఇంటికి వచ్చిన సర్వే చేస్తారని, అంతేకానీ లింక్స్ పంపించి అందులో డేటా నమోదు చేయమని ప్రభుత్వం అడగదు అంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది. ఇటీవల సైబర్ నేరగాళ్ల దెబ్బకి ఎక్కువగా ఎడ్యుకేటెడ్ పీపుల్, ఉన్నత స్థాయిలో ఉన్నవారే బలవుతున్నారు. ఇక తాజాగా సైబర్ ఫ్రాడ్‌స్టర్లు రాజకీయ, పోలీసుల వాట్సప్ డీపీ ఫోటోలు పెట్టి కూడా ప్రజలను భయపెట్టి దోపిడీలకు పాల్పడుతున్న నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు సమగ్ర సర్వే పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా, లింక్‌లు పంపినా నమ్మవద్దని, సైబర్ కేటుగాళ్ల వలలో పడొద్దని ముందగానే రాష్ట్ర ప్రజలను అలర్ట్ చేశారు.

## ట్విట్టర్ వేదికగా కనకపు సింహాసనమున శునకము సుమతీ శతకం

**మొదటి పేజీ తరువాయి**

వినురాసుమతీ!' అని వెల్లడించారు. ఇది ప్రస్తుత ముఖ్యమంత్రికి సరిగ్గా సరిపోతుందని విమర్శించారు. కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోని నువ్వు, సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నావని పేర్కొన్నారు. తప్పు మీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్న రేవంత్ తీరును ప్రజలందరు గమనిస్తున్నారని తెలిపారు. నీ పుట్టిన రోజున తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని ఫైర్ అయ్యారు. నీ లాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి



ఉండదని, మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని, నీ వంకర బుద్ధి ఇగ మారదని విమర్శించారు. నీ లాగా చిల్లరగా మేము మాట్లాడలేము. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర మాదని అన్నారు. బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డ తోవన అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని వెల్లడించారు. నీ దోపిడిని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతామన్నారు. పిచ్చి ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, నిరంకుశత్వం మాని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ యాక్టివ్ సీఎం

**మొదటి పేజీ తరువాయి**

రోజుకో అంశాన్ని ప్రస్తావించి మళ్లీ దాని ఊసెత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంప్రమైజ్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే తెలంగాణలో ఎదుగుతున్న బీజేపీ పై రెండు పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాటలు జనం నమ్మరని ఈ సందర్భంగా బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

## సీజేఐ డీవై చంద్రచూడ్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం వీడ్కోలు

**మొదటి పేజీ తరువాయి**



ఈ పదవిలో ఉన్న విషయం తెలిసిందే. నవంబర్ 10న ఆయన డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. శని, ఆదివారాలు కోర్టుకు సెలవు కాబట్టి శుక్రవారం (నవంబర్ 8)న ఆయన లాస్ట్ వర్కింగ్ డే. సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం సీజేఐ డీవై చంద్రచూడ్ కు వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తిగా డీవై చంద్రచూడ్ చివరి ప్రసంగం చేశారు. రేపటి నుంచి తాను న్యాయం చేయలేననే మాట వాస్తవమని అయినప్పటికీ సీజేఐగా చేసిన సేవ ఆయనకు సంతృప్తిగా ఉందన్నారు. సుప్రీం కోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు చేపట్టనున్నారు. సంజీవ్ ఖన్నా ఈ పదవిలో ఆరు నెలలు మాత్రమే ఉంటారు. ఆయన 2025 మే 13న పదవీ విరమణ చేస్తారు.

**సీజేఐగా చివరి జడ్జ్‌మెంట్ ఇదే**

అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా విషయంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ చివరి జడ్జ్‌మెంట్ ఇచ్చారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నాయకత్వంలోని ఏడుగురు ధర్మాసనం నాలుగు రకాల తీర్పులను వెలువరించింది. ఏఎంయూ కేసులో నాలుగు రకాల అభిప్రాయాలు ఏర్పడ్డాయని, దీంట్లో మూడు వ్యతిరేక తీర్పులు ఉన్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. విద్యా సంస్థ నియంత్రణ, పరిపాలన విషయంలో పార్లమెంట్‌లో చట్టం చేసినా ఆ విద్యాసంస్థకు ఉన్న మైనార్టీ హోదాను రద్దు చేయరని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. పార్లమెంట్ చట్టంతో అలీఘడ్ ముస్లిం వర్సిటీ మైనార్టీ హోదా రద్దు అయినట్లు 1968లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టిపారేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. అడ్మినిస్ట్రేషన్‌లో మైనార్టీ సభ్యులు లేనంత మాత్రాన ఆ వర్సిటీ మైనార్టీ హోదా పోదు అని సుప్రీంకోర్టు చెప్పింది.

## వైద్య పరికరాల పరిశ్రమ కోసం కొత్త పథకం

**మొదటి పేజీ తరువాయి**

ఉంటుందని అన్నారు. ఇది ఈ రంగంలో భారతదేశాన్ని స్వావలంబనగా మారుస్తుందని, ప్రభుత్వ ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకం పరిశ్రమకు కొత్త మార్గాన్ని తెరిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, ఫార్మాస్యూటికల్స్ కార్యదర్శి అరుణిష్ చావ్లా కూడా పాల్గొన్నారు. ఎంఓఎస్ అనుప్రియ పటేల్ తన ప్రసంగంలో, ఇది అన్ని ప్రాంతాలను తాకిన ఒక సమగ్ర పథకం మరియు దానిలో పరిశ్రమకు గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ఫార్మాస్యూటికల్స్ కార్యదర్శి అరుణిష్ చావ్లా మాట్లాడుతూ కొత్త పథకం 500 కోట్ల రూపాయల వ్యయంతో కూడుకున్నదని తెలిపారు. ఇది ఐదు భాగాలను కలిగి ఉంటుంది. వైద్య పరికరాల క్లస్టర్‌ల కోసం సాధారణ సౌకర్యాలు, సామర్థ్యం పెంపుదల మరియు నైపుణ్యాభివృద్ధి, దిగుమతి ఆధారపడటాన్ని తగ్గించే పథకం, క్లినికల్ స్టడీస్ సపోర్ట్ ప్రోగ్రామ్ మరియు వైద్య పరికరాల కోసం ప్రమోషన్ స్కీమ్.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష తేదీ ఖరారు

**మొదటి పేజీ తరువాయి**




ఇతర పరీక్షల తేదీలు ప్రకటించబడ్డాయి. అభ్యర్థులు పోర్టల్‌ను సందర్శించడం ద్వారా ఈ సమాచారాన్ని తనిఖీ చేయవచ్చు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన రివైజ్డ్ వార్షిక పరీక్షల క్యాలెండర్ ప్రకారం సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 కోసం దరఖాస్తు ప్రక్రియ జనవరి 22, 2025 నుండి ప్రారంభమవుతుంది. దరఖాస్తు ఫారమ్‌లు ఫిబ్రవరి 11, 2025 వరకు ఆమోదించబడతాయి. పరీక్ష మే 25, 2025న నిర్వహించబడుతుంది. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (మెయిన్స్) పరీక్ష 2025 నవంబర్ 16, 2025న నిర్వహించబడుతుంది.

మొత్తానికి యూపీఎస్సీ సవరించిన పరీక్ష వార్షిక క్యాలెండర్ 2025లో పరీక్షల తేదీలు ఇలా ఉన్నాయి.

- ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (మెయిన్) పరీక్ష - 2025 నవంబర్ 16, 2025
- కంబైన్డ్ జియో-సైంటిస్ట్ (ప్రిలిమ్స్) పరీక్ష - ఫిబ్రవరి 9, 2025
- ఎఏడి, ఎన్ఏ (I) పరీక్షలు - ఏప్రిల్ 13, 2025
- ఎఏడి, ఎన్ఏ (II) పరీక్షలు - సెప్టెంబర్ 14, 2025
- సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష మే 25, 2025
- సివిల్ సర్వీసెస్ మెయిన్ ఎగ్జామినేషన్ ఆగస్టు 22, 2025.
- ఐఈఎస్ /ఐఎస్ఎస్ పరీక్ష 2025 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 12, 2025 నుండి ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ మార్చి 4, 2025. ఈ పరీక్ష జూన్ 20, 2025న నిర్వహించబడుతుంది.

సిడిఎస్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ డిసెంబర్ 11, 2024న విడుదల చేయబడుతుంది. పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ డిసెంబర్ 31, 2024. పరీక్ష ఏప్రిల్ 13న నిర్వహించబడుతుంది. కాగా, సిడిఎస్ పరీక్ష (II) 2025 నోటిఫికేషన్ మే 28న విడుదల అవుతుంది. రెండవ దశ నమోదు ప్రక్రియ జూన్ 17, 2025 వరకు కొనసాగుతుంది. రాత పరీక్ష సెప్టెంబర్ 14, 2025న నిర్వహించబడుతుంది. యూపీఎస్సీ వార్షిక క్యాలెండర్ 2025ను సవరించడం ఇది రెండోసారి. దీనికి ముందు, ఆగస్టులో పరీక్ష తేదీలను సవరించారు. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మారిన క్యాలెండర్ ప్రకారం ప్రిపేర్ కావాలని సూచించారు.

## ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి**

రవి పి. రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం (జూన్ రెండో తేదీ) నాటికి తొలిదశ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎయిర్ కండీషన్ లతో అవసరం లేకుండా ఓపెన్ ఎయిర్ వ్యవస్థ, మంచి వెంటలేషన్ తో భవనాలు నిర్మిస్తున్నామని వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇటీవల రూ.200 కోట్ల విరాళం అందజేశామని, అదే సమయంలో భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియం, అత్యాధునిక క్లాస్ రూములు, లాబొరేటరీలు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

## మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటే బుల్డోజర్లు ఎక్కిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

ఉందని ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. 2025 నూతన సంవత్సరంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకూ చార్మినార్ దగ్గర లక్షలాది మందితో కదంతొక్కుతామని, వాడపల్లిలో జనవరి మొదటివారంలో పాదయాత్ర చేస్తానని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తన వెంట నడుస్తానన్న హరీశ్, కేటీఆర్ కు సవాల్ విసురుతున్నానని, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డేట్ చెప్పండని, తాను రెడీ అని సీఎం ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ దోపిడీని ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించామని, మూసీ పునరుజ్జీవనం చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. రూ.2 కోట్లతో భీమలింగం శివన్న దర్శనానికి ఏర్పాట్లు చేస్తామని సీఎం చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సబ్ కమిటీ

**మొదటి పేజీ తరువాయి**

ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల ఆధ్వర్యంలోని జాయింట్ యాక్షన్ కమిటీ లేవనెత్తిన సమస్యలను పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఇద్దరు మంత్రులతో కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కమిటీలో భట్టి విక్రమార్క చైర్మన్ గా ఉండగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు. అలాగే ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కమిటీలో ప్రత్యేక అతిథిగా ఉన్నారు. అంతేగాక ఒక ప్రభుత్వ కార్యదర్శి ఈ కమిటీకి మెంబర్ కన్వీనర్ గా ఉంటారు. ఈ కేబినెట్ సబ్ కమిటీ సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ఇక ఈ కేబినెట్ సబ్ కమిటీకి సంబంధించిన సమావేశాలకు స్పెషల్ చీఫ్ సెక్రటరీలు సంబంధిత శాఖల ప్రిన్సిపాల్ సెక్రటరీలు హాజరవుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి**

పాటు బ్యాక్ లాగ్ ఉన్న విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 18వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. ఈ గడువు దాటితే, ఆలస్య రుసుముతో కలిపి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

రూ. 50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2వ తేదీ వరకు,

రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు,

రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు.

రెగ్యులర్ విద్యార్థులు అన్ని పేపర్లకు కలిపి రూ. 125, మూడు లేదా అంతకంటే తక్కువ పేపర్లు ఉన్న వారు రూ. 110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ. 125 పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ అభ్యర్థులు రెగ్యులర్ ఫీజుతో పాటు అదనంగా రూ.60 చెల్లించాలి. తల్లిదండ్రుల ఆదాయం తక్కువ గల వెనుకబడిన తరగతులకు




చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు కలదు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకోగలరు.

## ఎమ్మెల్యేల పీరాయింపు కేసు విచారణ వాయిదా

**మొదటి పేజీ తరువాయి**



ధర్మాసనం విచారణ నిర్వహించింది. బీఆర్ఎస్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది మోహన్ రావు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అనర్హత పిటీషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఈ మేరకు ఆయన పలు కోర్టుల తీర్పులను చదవి వినిపించారు. ఆయన వాదలను విన్న న్యాయస్థానం తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## హిందువులపై దాడులు ఎందుకు..

మొన్న బంగ్లాదేశ్? ఈరోజు కెనడా.. రేపు ఇంకెక్కడా..? ఎందుకు హిందువులపై దాడులు జరుగుతున్నాయి..? దౌత్యపరంగా భారత్ కెనడాల మధ్య కొనసాగుతున్న విభేదాల మధ్యలో తాజాగా హిందువులు టార్గెట్ అవ్వడం విస్మయానికి గురిచేసింది. కెనడాలో దివాలీ పూజల కోసం వెళుతున్న హిందువులపై కెనడాలోని ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులకు దిగారు. కెనడా పోలీసులు సైతం హిందువులపై దాడి చేశారు. ఈ దాడిని నిరసించే సమయంలోనూ కెనడా పోలీసులు రెచ్చిపోయారు. ఖలిస్తాన్ తీవ్రవాది నిజ్జర్ హత్యతో భారత్, కెనడా మధ్య దౌత్య వివాదాలు రాజుకున్నాయ్. అప్పటి నుండీ కెనడాలోని హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయి. వీటితో పాటు ఇరు దేశాల మధ్య దూరం కూడా పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, కెనడా ప్రధాని మాత్రం తమ దేశంలోని సిక్కు తీవ్రవాదాన్ని సమర్థిస్తూనే ఉన్నారు. ట్రూడో మెతక వైఖరి వల్ల కెనడాలో మూడవ అతిపెద్ద మతంగా ఉన్న హిందూ మత ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తోందని హిందూ వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్రిక్తతలు తగ్గెదెప్పుడా అని కెనడాలోని హిందువులు ఎదురుచూస్తున్నారు.ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో సలహాలు, సూచనలు ఇవ్వొచ్చే. అలాకాదని, కేవలం తన రాజకీయ లాభాల కోసం భారతదేశంపై బురద చల్లాలనుకుంటున్నారు కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో. భారత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించినప్పటి నుండీ తన మాటల్లో నిజముందని చెప్పడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు సరికదా.. ఇటీవల చేసిన కొత్త వాదనలో.. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా అధికారులు ఆరోపించారు. అక్టోబర్ 14 అర్ధరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు.సిక్కు వేర్పాటు వాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్ధాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు.ఇక, అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది. కెనడా ప్రధాని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి నిరసనగా, ఆరుగురు కెనడియన్ దౌత్యవేత్తలను బహిష్కరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, కెనడాలోని తమ హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు, మరికొందరు దౌత్యవేత్తలను కాల్ బ్యాక్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అయితే, భారత్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆరుగురు భారత దౌత్యవేత్తలను తామే బహిష్కరించామని ఆయన చెప్పారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వం సహకరించక పోవడమే ఇందుకు కారణమని ట్రూడో అన్నారు. కెనడాలో ఉన్న సిక్కు డయాస్పోరాలో ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతు ఉందనేది బహిరంగ రహస్యం. టెర్రర్ గ్రూపులకు మద్దతు ఇచ్చే కనీసం తొమ్మిది వేర్పాటువాద సంస్థలకు కెనడాలో స్థావరాలున్నట్లు సమాచారం ఉంది. వీటిపైన అనేకసార్లు బహిష్కరణ వేటుకూడా వేశారు. అయినప్పటికీ, కెనాడా దీనిపై చర్యలు తీసుకోలేదు. ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యతో సహా ఘోరమైన నేరాలకు పాల్పడిన ఖలిస్థాన్ తీవ్రవాదులపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని న్యూఢిల్లీలోని అధికారులు ఇటీవల వెల్లడించారు. వరల్డ్ సిక్ ఆర్గనైజేషన్-డబ్ల్యూఎస్ఓ, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్), సిక్స్ ఫర్ జస్టిస్ , బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ) వంటి ఖలిస్తాన్ అనుకూల సంస్థలు కెనడియన్ నేలపైన పాకిస్తాన్ ఆదేశానుసారం పని చేస్తున్నాయని భారత్ ఆరోపిస్తూనే ఉంది. అయినప్పటికీ, కెనడాలో యదేచ్ఛగా తీవ్రవాద కార్యకలాపాలు నడుస్తూనే ఉన్నాయ్.ఖలిస్థాన్ వాంటెడ్ టెర్రరిస్టులు, గ్యాంగ్‌స్టర్ల బహిష్కరణ అంశాన్ని, గతంలో కెనడా, భారత్‌ల మధ్య జరిగిన అనేక దౌత్య, భద్రతా చర్చల్లో భారత అధికారులు ప్రస్తావించారు. కానీ, కెనడా అధికారులు ఈ సమస్యను పట్టించుకోక పోగా ఉగ్రవాద వ్యవహారల్లో మద్దతు ఇస్తూ వస్తున్నారు. దీనికి ఆధారాలు కూడా లేకపోలేదు. కెనడాలో ఖలిస్థాన్ ఉద్యమానికి సపోర్ట్‌గా అనేక పత్రాలు వ్యాప్తిలో ఉన్నాయి. ఖలిస్థాన్ మద్దతులో నడిచే ర్యాలీలు, సభలు యధేచ్ఛగా నడుస్తున్నాయి. కెనడాలోని హిందూ దేవాలయాలే లక్ష్యంగా హిందూ, భారత వ్యతిరేక పోస్టర్లు, గ్రాఫిటీ ప్రచారాలు తరుచుగా దర్శనిమిస్తాయి. ఆగస్ట్ 2024లో, ఖలిస్తాన్ అనుకూల బృందం భారత స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ కోసం ఏర్పాటు చేసిన ఒక వేదిక వద్దకు వచ్చి, "కెనడియన్ హిందువులు భారతదేశానికి తిరిగి వెళ్లండి" అని అరిచారు. ఈ సంఘటనకు ముందు, వేర్పాటువాద గ్రూపు అయిన సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ? ఖలిస్తానీ సిక్కులు- కెనడియన్ హిందువుల మధ్య "ముఖాముఖి" కోసం పిలుపునిస్తూ ఫ్లైయర్‌లను ప్రసారం చేసింది. వాటన్నింటినీ కెనడా ప్రభుత్వం ఎప్పుడూ నిరోధించడానికి ప్రయత్నించలేదు. అలాగే, భారతీయ హిందువులపై జరిగి దాడులను కూడా ఆపలేదు. బంగ్లాదేశ్‌లో కూడా ఇటీవల హిందువులపై దాడులకు సంబంధించిన ఆందోళనలు పెరిగాయి.

## జిల్లాలో జడ్జీలు న్యాయవాదుల ర్యాలీ




మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): లోక్ అదాలత్ ను ఉపయోగించుకోండి కేసులను రాజీ చేసుకోండి, రాజీమార్గమే రాజ మార్గమనే నినాదాలు గల ప్లకార్డులు చేబూని మహబూబాబాద్ కోర్టుకు చెందిన జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మరియు జూనియర్ సివిలీజడ్జి, తిరుపతి, న్యాయవాదులు కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగణము నుండి కూరగాయల మార్కెట్, రైల్వే స్టేషన్, నెహ్రూ చౌరస్తా మీదుగా తాసిల్దార్ కార్యాలయం నుండి తిరిగి కోర్టు వరకు నవంబరు 9న జరుగు జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జడ్జి సురేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అనేకమందికి ఉచిత న్యాయవాదులను నియమిస్తూ వారికి న్యాయసహాయం అందించి ఆదుకోవడం జరుగు తుందని అదే విధంగా దిక్కుమొక్కు లేని జైల్లలో మగ్గుతున్న అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయవాదులను నియమించి వారిని జైల్లో నుండి విడిపించడం జరుగుతుందని, జాతీయస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ లు నిర్వహించి వేళల్లో కేసులను పరిష్కరించి ముద్దాయిలకు విముక్తి కల్పించడం కల్పించడమే గాక అనేక రకాల సేవలను అనగా ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం, ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా బాధితులకు న్యాయ సలహాలు, న్యాయ సహాయము అందించడం వంటి సేవలను అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ చూరగొన్న జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబా బాద్ వారు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయ వాది కొంపెల్లి వెంకటయ్య, మరియు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది మొదలైనవారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



హన్మకొండ కేయు, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యులు, గడీల పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించిన ఘనుడు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాజీ సారథి గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు కాకతీయ యూనివర్సిటీ ఎదుట ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### కలెక్టర్, ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025, స్పెషల్ క్యాంపెయిన్ ను అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు లేదా జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని కొత్త ఓటరు నమోదుకు ఫారం 6, జాబితాలో అభ్యంతరాల కోసం ఫారం 7, ఓటరు వివరాలలో సవరణలు చేయడానికి ఫారం 8, ఇంటి చిరునామా మార్పు సవరణలు కొత్త ఎపిక్ దివ్యాంగుల గుర్తింపు మొదలైనవి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**ప్రత్యేక క్యాంపైనింగ్**

నేడు, రేపు (అనగా) నవంబర్ 9, 10 తేదీలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బూతు స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఆయా పోలింగ్ బూతుల వద్ద అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్యలు ఓటరు సవరణలు వివరణలు సరి చేసుకోవాలని, కొత్త ఓటరుగా నమోదు చేసుకొనుటకు ఈ ప్రత్యేక క్యాంపైనింగ్ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెబ్సైట్ లేదా ఓటర్, హెల్ప్ లైన్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## విద్యార్థులతో కలిసి సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



దామెర, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల హన్మకొండ జిల్లా బాలసముద్రం (ఆరేపల్లి) దామెర క్రాస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు పెంచినందుకు విద్యార్థులు సీఎం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించండంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ శనివారం, 10వ తేదీ ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## సోమవారం నాటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

హనుమకొండ జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం (11/11/2024) నాడు జరగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజున హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం పాల్గొంటున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం తదుపరి సోమవారం యధావిధిగా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జరుగుతుందని, కావున జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్న శ్రీ బాల మురుగన్ కాటన్ ఇండస్ట్రీస్ మరియు శ్రీ ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వే బ్రిడ్జి పని తీరు, పత్తిలో తేమ శాతం పరీక్షలు నిర్వహించే తీరు, పత్తి మిల్లుల పని తీరును పరిశీలించి పత్తి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు పత్తి కొనుగోలు ప్రక్రియ జరపాలని తెలిపారు. పత్తి అమ్మకానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని విక్రయానికి వచ్చే సందర్భంలో వ్యవసాయ లేదా రెవెన్యూ శాఖల నుంచి జారీ చేసిన ధృవీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగితే "కాట" యాప్ లో ఛాటింగ్ ద్వారా రైతుల సమస్యలను తెలియ చేయాలని తెలిపారు. పత్తి విక్రయించిన రైతులకు స్వల్ప వ్యవధిలోనే డబ్బును వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనకశేఖర్, తహసిల్దార్ హేమ, సీసీఐ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం



ములుగు, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని కాసిందేవ్ పెట్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అంతరాయల గురించి మరియు రైతుల సమస్యల గురించి A. E. వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అలాగే 10 మంది రైతులతో తమ మోటర్స్ కి కెపాసిటర్స్ అమర్చింపచేసారు. కెపాసిటర్స్ వల్ల కలిగే సదుపాయాల గురించి వివరించారు. విద్యుత్ కి సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న మా సిబ్బందికి తెలుపాలని, మా సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని మరియు విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, ఎల్ ఐ రాంధన్, లైన్ మన్ జీవన్, ఏ ఎల్ ఎం రాజేశ్వర్ రావు, కట్టర్ గణేష్ మరియు రైతులు వెంకటేశ్వర రావు, పోతిరెడ్డి రంజిత్, తోకల రమేష్, సుంకరి శ్యామ్, మహిపాల్, అజ్మీర రాజు, కన్నెబోయిన మహేందర్, %D%. స్వామి రావు, D సుధాకర్ రావు, అజ్మీర విజేందర్, అంజద్ పాషా ఇతర రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం



పరకాల, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణం ప్రభుత్వ హాస్పిటల్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల పట్టణం మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు ఎండి. అలీ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్, పరకాల పట్టణం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

**కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరు పరిశీలన**

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక/నోడల్ అధికారి టీ. వినయ్ కృష్ణా రెడ్డి**





జనగామ జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక/నోడల్ (ధాన్యం కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) అధికారి టీ. వినయ్ కృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని కోమల్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను, వాటికి సంబంధించిన చెల్లింపుల వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వ పెట్టుకోవద్దని ఆదేశించారు. టోకెన్ల పద్ధతిని పాటించాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు, సన్న రకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాల నమోదును పూర్తిచేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో, అలాగే రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో ప్రత్యేక అధికారులు, క్లస్టర్ అధికారులు, సూపర్వైజర్ల విధులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే సమగ్రంగా జరిగేలా చూడాలన్నారు. ఈ పరిశీలనలో ప్రత్యేక అధికారి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఈ నెల 9, 10 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం**



జనగామ జిల్లా, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 క్యాంపెయిన్ ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు (లేదా) 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఫారం 6 కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి,
ఫారం 7 జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి, ఫారం 8 ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి (ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త ఎపిక్, దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి).

ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలు:

ఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు (%దీూ%) ఆయా పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం (లేదా) కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు: voters.eci.gov.in వెబ్సైట్ ద్వారా (లేదా) Voter Helpline మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# రూ. 2.80 కోట్ల విలువ గంజాయి కాల్చివేత

**- ఎక్సైజ్ పోలీస్ ఆధ్వర్యంలో 1132 కి. గంజాయి దగ్ధం**



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): రూ. 2.80 కోట్ల విలువ చేసే 1132 కిలోల గంజాయిని శుక్రవారం దహనం చేశారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 10 కేసుల్లో పట్టుబడిన గంజాయిని ఏడబ్ల్యుఎం కన్సటింగ్‌లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ దహన కేంద్రంలో గంజాయిని దగ్ధం చేయించారు. డిస్పోజల్ కమిటీ అధికారి డిప్యూటి కమిషనర్ జి.జనార్థన్‌రెడ్డి అదేశాల మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని పది కేసుల్లోని 1132 కిలోల గంజాయిని కాల్చివేతకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు గంజాయిని దహనం చేశారు. ఈ గంజాయి దహన కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జి .జనార్థన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ జి . గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా బేగం సమక్షంలో గంజాయిని దగ్ధం చేయించారు. గంజాయిని దహనం చేయించిన ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# పెద్దకోడేపాక గ్రామంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు

**- గుడుంబా అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్**

**- తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసిన పోలీసులు**







పరకాల, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): గురువారం రాత్రి శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామంలో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న పాలకుర్తి సారయ్య (52), కోగిల సమ్మమ్మ (56) లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి (12) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పి. తాతాజీ, ఎక్సయిస్ సీఐ పరకాల తెలిపారు. శుక్రవారం వారిని శాయంపేట తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. వీరితో పాటు పాత కేసులలో ముద్దాయిగా ఉన్న గంగిరెణిగూడెం కు చెందిన మాలోత్ దేవుసింగ్ ను కూడా తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. ఈ దాడులలో సులోచన ఎస్ఐ, విజయకుమార్ కాన్స్టేబుల్, రవీందర్, కాన్స్టేబుల్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం..

**- సోమ మల్లారెడ్డి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి**



గోవిందరావుపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఒక్కటే మార్గమని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పసర గ్రామంలో సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎంతోమంది ప్రజలు నివాస స్థలము ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం కూడా ఈ విషయం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య మరింత జఠిలమైందని అన్నారు. ఏ గ్రామంలో చూసిన ఈ సమస్య స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. అంతేకాక ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, ఇప్పటికైనా ఇందిరమ్మ గృహాలు అర్హులైన వారికి అందించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ఇప్పటికీ సరైన రహదారులు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు పారిశుధ్యంలో మగ్గి అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12న తాసిల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు

ఈ కార్యక్రమంలో ప్రజల వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఆత్మకూర్ నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గ్రామపెద్దలు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి గ్రామ అధ్యక్షులు, రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని రైతునురాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని వారు అన్నారు. ఎవరు కూడా దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ అధ్యక్షురాలు ఎం సులోచనమ్మ ఏపిఎం వెంకట్ కార్యదర్శి జైపాల్ రెడ్డి గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ గ్రామ పెద్దలు యుగేందర్ రెడ్డి,మోష,సహదేవ్, ఉషన్న,నరేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఉజ్వల పార్కుకు వెలిచాల పార్కుగా పేరు పెట్టాలి..

**- జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..**

**- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నేతల వినతి**



భగత్ నగర్ : కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు. ఇది కరీంనగర్ కే ప్రస్తుతం తలమానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యటకంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఉజ్వల పార్కుకు పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా,. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పిలుస్తారనీ తెలిపారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జగపతిరావు కరీంనగర్‌లో అడవుల శాతం (%) తక్కువగా ఉన్నందున అతను చాలాసార్లు లోతైన ఆలోచన చేసి కరీంనగర్ ఉజ్వల పార్కు ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. జగపతిరావుకు మొక్కలు అన్న చెట్లన్న ఎంతో ప్రాణమని, ఆయన ఇంట్లో మొక్కలతో ఒక పెద్ద నందన వనమే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రజల్లో మంచి పేరును జగపతిరావు పేరును కరీంనగర్ ఉజ్వల పార్కు పెట్టాలని మంత్రిని కాంగ్రెస్ నాయకులు కోరారు.

# రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



హన్మకొండ కేయు, నవంబర్ 08 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గుగులోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ ట్రైబల్ ఫ్రంట్ అధ్యక్షులు మాలోత్ వెంకట్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ మాజీ ఇంచార్జ్ ఎన్ఎస్యుఐ భూక్య రమేష్ నాయక్, రాజ్ కుమార్, ఆలోజీ, చరణ్, సాయికుమార్ వినయ్ అశోక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ**



ఆత్మకూర్, నవంబరు 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకల భాగంగా పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా నాయకులు రామ లక్ష్మారెడ్డి,మణి వర్ధన్ రెడ్డి,గాలి పంపు శ్రీనివాసులు నాగేశ్వర్ రెడ్డి,నాగేశ్వర్, గంగాధర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు

న్యూఢిల్లీ: భారతీయ వస్త్రధారణలో చీరది ప్రత్యేక స్థానం. దేశంలో ఎక్కువ మంది మహిళలు చీరలే కట్టుకుంటారు. చీర కట్టుకోవడాన్ని ఇష్టపడే మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక చేశారు. చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రలోని వార్ధలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ, బీహార్‌లోని మధుబని కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు ఇటీవల ఇద్దరు మహిళలు పార్శ్వంపై నొప్పితో వచ్చారు. వీరిని పరీక్షించిన వైద్యులు ఇద్దరికీ మార్జోలిన్ అల్సర్ అనే చర్మ క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించారు.వీరిద్దరూ రోజూ చీర కట్టుకుంటారని, చీర లోపల పెట్టికోట్‌ను నడుముకు బిగువుగా కట్టుకోవడం వల్లే చర్మ క్యాన్సర్ బారిన పడ్డారని వైద్యులు గుర్తించారు. నడుముకు బిగువుగా చీర లేదా పెట్టికోట్ కట్టడం వల్ల తీవ్రమైన ఒత్తిడి కలిగి అల్సర్ ఏర్పడుతుందని, ఇది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు.

# ఎన్ఈపీని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి

**- ప్రయివేటు విద్యాసంస్థలను నియంత్రించాలి**
**: ఆకునూరి మురళితో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నేతల భేటీ**



హైదరాబాద్: పేదలకు విద్యను దూరం చేసే జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020)ని రాష్ట్రంలో అమలు జరపకుండా ప్రభుత్వం తిరస్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరింది. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు, వాటి వ్యాపారాన్ని నియంత్రించాలని సూచించింది. హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళితో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి నేతృత్వంలో భేటీ అయ్యారు. మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో విద్యారంగంలోని క్షేత్రస్థాయి సమస్యలను, అభిప్రాయాలను వివరించారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని కోరారు. తరగతికొక టీచర్, గది ఉండాలనీ, పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల రీ లొకేషన్ జరగాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆకర్షణీయమైన పాఠశాలలు, పటిష్టమైన పర్యవేక్షణ, సమర్థవంతమైన బోధన ఉండాలని విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో శాస్త్రీయ పద్ధతిలో టైం టేబుల్‌ను నిర్ణయించాలనీ, ఏకరూప పాలన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకోవాలనీ, మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని పేర్కొన్నారు. గిరిజన పాఠశాలలకు పోస్టులను, కేజీబీవీ టీచర్లకు కనీస వేతనాలు ఇవ్వాలనీ, మెస్ చార్జీలను గురుకులాలతో సమానంగా పెంచాలని కోరారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలనీ, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం స్నాక్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈవో పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రంగా విద్యావ్యవస్థ అభివృద్ధి కావాలని చెప్పారు. పెద్ద పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచేందుకు, పాఠశాలల అభివృద్ధికి గ్రేడింగ్ ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. కీలక భాగస్వాములైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి సిఫారసులను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖరరెడ్డి, డి సత్యానంద్, పి మాణిక్ రెడ్డి, జె యాకయ్య, నాయకులు గోపాల్ నాయక్, వెంకటప్ప, మదన్‌రెడ్డి, వందన, నవీన్‌రెడ్డి, యాదయ్య, నాగయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకూ సాగునీరు

**- మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి**
**- జంగంపల్లి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి నీటి విడుదల**



యాదగిరిగుట్ట రూరల్: ప్రతి ఎకరాకూ సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. యదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి దిగువ గ్రామాలకు నీటిని నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల, రైతుల మీద ప్రేమతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తుందన్నారు. రైతు భరోసా ఇస్తామని, మిగిలిపోయిన రైతు రుణమాఫీ తప్పకుండా చేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. గంధమల్ల కోసం గత ప్రభుత్వాలతో ఎంతో కొట్లాడామన్నారు. గతంలో నష్టపోయిన ఈ ప్రాంతానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందించి సస్యశ్యామలం చేస్తుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి రోడ్లు తెస్తున్నామన్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఈ నాలుగేండ్లలో అభివృద్ధి చేస్తామన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బస్వాపూర్‌కు పోయే కాలువలను, ఇక్కడ డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఏర్పాటు చేసి చెరువులకు నీరు అందించే సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. జలయజ్ఞంలో భాగంగా ఆలేరు నియోజక వర్గానికి ఇప్పటికే నలు మూలలకు నీరు అందించామన్నారు. మరో 20 గ్రామాల చెరువులు, కాల్వలకు నీరు అందించను న్నామని చెప్పారు. జంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ద్వారా యాదగిరి గుట్ట మండలం జంగంపల్లి, ధాతర్‌పల్లి, రాళ్ళ జనగం, మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట, తాళ్ల గూడెం, మైలర్‌గూడెం తదితర గ్రామాలకు నీరు చేరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, నాయకులు గుడిపాటి మధు సూదన్ రెడ్డి, కర్రె వీరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎడ్ల రామ్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్ డెయిరీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పుప్పల నరసింహులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- రేవంత్‌రెడ్డి సర్కార్ తన వైఖరిని మార్చుకోవాలి : సీఐటీయూ**



హైదరాబాద్: రాష్ట్రంలో కార్మికవర్గ సమస్యలను పరిష్కరిం చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదనీ, ప్రజాతంత్ర హక్కులకు భంగం కలిగిస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆ యూనియన్ అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీలో యూనియన్లకు అనుమతిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చి ఇప్పటివరకూ ఆంక్షలు ఎత్తేయకపోవడం దారుణమని విమర్శించారు. ఆర్టీసీలో ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డులను కొనసాగించాలనీ, కొత్తవారితో ఆ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల కాలంలో ఒక్కసారి కూడా ఆర్టీసీ కార్మిక సంఘా లతో ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సమావేశం నిర్వహించలేదని పేర్కొన్నారు. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలనీ, కార్మికోద్యమంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. ఆర్టీసీలో తక్షణమే ఎన్నికలు నిర్వ హించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ రంగంలో వస్తున్న సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశానికి సీఐటీయూ అనుబంధ సంఘాన్ని పిలవకపోవడం అప్రజా స్వామికమని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరిని మార్చుకోవాలని సూచించారు. పోరాటాలను, ఆందోళలను అణచివేయడంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో నెల పాటు 144 సెక్షన్ విధించిందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆందోళనలకు పోలీసులు అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి జిల్లాలోనే వేల మందిని అరెస్టులు చేస్తూ ఆందోళనలను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. 73 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాల జీవోలు సవరించకుండా అప్పటివరకూ పొందుతున్న వేతనాలనే పరిగణనలోకి తీసుకుని జీవోలు జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి సమస్యను పరిష్కరించలేదనీ, అలవెన్సులపై ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండో పీఆర్సీ అమలులో జాప్యం తగదని సూచించారు. ఉద్యోగులకు బకాయి ఉన్న 5 డీఏలలో కేవలం ఒక్కదాన్నే చెల్లిస్తామని ప్రకటించడం సరిగాదని పేర్కొన్నారు. పారిశ్రామిక విధానం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతూ కార్మికులకు అన్యాయం చేయడాన్ని తప్పుబట్టారు. 11 నెలల కాలంలో కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా ఎందుకు సమావేశం నిర్వహించలేదని ప్రశ్నించారు. వీఆర్ఏ వారసులకు జీవో నెం.81 ప్రకారం 3,797 మందికి ఉద్యోగాలివ్వకుండా నిర్లక్ష్యం వహించడం తగదని పేర్కొన్నారు.

# సైన్సుతోనే ప్రగతి, సౌకర్యవంతమైన జీవితం



**- ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు**
**- చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల చేసిన డీఈవో రోహిణి**

హైదరాబాద్: సైన్సుతోనే ప్రగతి, సౌకర్యవంతమైన జీవితం సమకూరుతాయని జన విజ్ఞాన వేదిక ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాధికారిణి రోహిణి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. సైన్సు ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సైన్సు సామాన్యుల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నది? దాంతో మానవ జీవితం ఎంత సౌకర్యవంతంగా వృద్ధి చెందుతుందనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. సీ.వీ.రామన్ నోబుల్ బహుమతిని సైన్సులో సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని చెప్పారు. సైన్సు ఫలితాలతో మనిషి జీవితంలో వేగం, ఆరోగ్యం, వసతులు, ఆయు:వృద్ధి లాంటివి ఎన్నో జరిగాయని తెలిపారు. సైన్సు అందరూ తెలుసుకుని, తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు ఆర్.వరప్రసాద్ మాట్లాడుతూ విదేశీ వస్తువుల దిగుమతులతో మన ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నదని తెలిపారు. అదే మన దేశ తయారీ వస్తువులను ఎక్కువగా ఎగుమతి చేసుకోగలిగితే ఆర్థికంగా బలపడతామని తెలిపారు. పేటెంట్స్ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉందనీ, దాన్ని అధిగమించాల్సిన అవసరముందని చెప్పారు. ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి డాక్టర్ రజనీ మాట్లాడుతూ దేశంలో ఉద్యోగులున్నా ఆ ఉద్యోగాలకు సరిపడిన నైపుణ్యం ఉన్నత విద్యావంతుల్లో కొరవడిందని తెలిపారు. దీనిని అధిగమించేందుకు సైన్సు అవగాహనతో, వాస్తవిక దృక్పథంతో ముందుకెళ్లాలని సూచించారు. జిజ్ఞాస ఉంటే తపనతో ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించి, తర్కించి ప్రపంచ జ్ఞానం నేర్చుకుంటారని చెప్పారు. ఏది ఆకాశం నుంచి ఊడిపడదనీ, ప్రతి ఆవిష్కరణ తెలివి నుంచే పుట్టుకొచ్చిందని తెలిపారు. ప్రొఫెసర్ బీ.ఎన్.రెడ్డి మాట్లాడుతూ టాలెంట్ టెస్టును రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది రాస్తున్నారని తెలిపారు. హైస్కూలు విద్యార్థులతో 8, 9, 10 తరగతుల వారీగా, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శాస్త్ర, సాంకేతికతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం జీడీపీలో 1.5 శాతం నుంచి 2 శాతం వరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ జిల్లా కోశాధికారి భీమేశ్, జేవీవీ ఆఫీస్ కార్యదర్శి విద్యాసాగర్, ఖైరతాబాద్ డిప్యూటీ డీఈవో సామ్యేల్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు హైదరాబాద్ అబిడ్స్‌లోని మహబూబియా గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో కోయ వెంకటేశ్వరరావు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వరప్రసాద్, హైదరాబాద్ జిల్లా కోశాధికారి భీమేశ్, జేవీవీ ఆఫీస్ కార్యదర్శి విద్యాసాగర్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రుల మధ్య హెలికాప్టర్ ఫైట్

హైదరాబాద్: ఉన్నది ఒక్కటే హెలికాప్టర్. సీఎం సహా 11మంది మంత్రులు ఏ లాంగ్ టూర్‌కు వెళ్ళినా ఆ హెలికాప్టర్‌ను వాడాలి. అయితే కొందరు మంత్రులకు హెలికాప్టర్ ఇచ్చి..మరి కొందరికి మాత్రం హెలికాప్టర్ ఇవ్వకపోవడంతో రచ్చ స్టార్ట్ అయిందట. ఇదేంటి మేము మంత్రులం కాదా..మాకు హెలికాప్టర్ వాడే అర్హత లేదా..నాకు హెలికాప్టర్ ఇవ్వొద్దని నీకు ఎవరు చెప్పారు అంటూ అధికారుల మీద గుస్సా అవుతున్నారట మంత్రులు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం ప్రభుత్వ హెలికాప్టర్‌ను యూజ్ చేస్తున్నారు. సీఎం పర్యటనలు లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉంటే మంత్రులు ఉపయోగించే వెసులుబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఒక మంత్రి కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు కలసి..హైదరాబాద్‌కు దూరంగా ఉన్న జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావాల్సి వచ్చినప్పుడు హెలికాప్టర్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందట. అందుకు ప్రత్యేకంగా నిబంధనలు ఏమీ లేవని అధికారులు చెబుతున్నారు.కొన్ని కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు తరచూ హెలికాప్టర్‌ను వాడుతున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లోనే వెళ్తున్నారు. నలుగురైదుగురు మంత్రులు మాత్రమే రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడుకోవడం, మిగతా మంత్రులకు ఆ అవకాశం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం అవుతోందట. వెసులు బాటును బట్టి అత్యవసరం అయితే తప్ప, లేకపోతే మంత్రుల బృందం వెళ్లే ప్రత్యేక సందర్భాల్లో సర్కార్ హెలికాప్టర్‌ను ఉపయోగిస్తుంటారని అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమంది మంత్రులు సాధారణ ప్రభుత్వ కార్యక్రమాలకు, హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారటమంత్రులు హెలికాప్టర్ ను వాడుకునేందుకు ఎవరికి అభ్యంతరం లేదు. కానీ.. కొందరికి మాత్రమే హెలికాప్టర్ ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నా యట. కొంతమంది మంత్రులు దూరంలో ఉన్న జిల్లాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా హెలికాప్టర్ ఇవ్వడం లేదని వాపోతున్నారట. దీంతో కొందరికి మాత్రమే హెలికాప్టర్‌లో వెళ్లే వెసులు బాటు కల్పించి, మిగతా వారి పట్ల వివక్ష చూపుతున్నారని ప్రోటోకాల్ అధికారులపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.అంతేకాకుండా మిగతా మంత్రులు తరచూ హెలికాప్టర్ వాడుకోవడం, హైదరాబాద్ దగ్గర ప్రాంతాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్లడంపై ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఇదే విషయాన్ని ఓ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. అప్పటి నుంచి రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడే మంత్రులు కూడా ఇప్పుడు రోడ్డు మార్గంలోనే వెళ్తున్నారని తెలుస్తోంది.ఈ మార్పునకు సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షనే కారణమా లేక ఇంకేదైనా రీజన్ ఉందా అన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. మొత్తానికి హెలికాప్టర్ విషయంలో మంత్రుల మధ్య వచ్చిన పొరపొచ్చాలకు ఫులిస్టాప్ పడినట్టేనని తెలుస్తోంది.

# ఏసీబీకి చిక్కిన విద్యాశాఖ అధికారి

**- ఉపాధ్యాయురాలి నుంచి రూ.50వేల లంచం**



మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారి రవీందర్ రూ.50 వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి పట్టుబడ్డారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ కృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కల్పించిన విషయం విదితమే. ఒకే సామాజిక తరగతికి చెందిన తన కన్నా చిన్న వయసు ఉన్న వారికి ప్రమోషన్స్ వచ్చాయని, తనకు సీనియార్టీ దక్కలేదని ఓ ఉపాధ్యాయురాలు విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారి రవీందర్‌ను సంప్రదించారు. తనకు న్యాయం చేయాలని పలుమార్లు కలిశారు. ఉద్యోగోన్నతుల విషయం కోర్టులో ఉందని, ముందుగా కోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోమని ఆ అధికారి సూచించారు. ఆమె ఇటీవల కోర్టు నుంచి అనుమతి తీసుకొచ్చానని విద్యాశాఖ అధికారిని కలువగా.. రెండు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దాంతో ఆమె ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్‌ను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు.. ఆ ఉపాధ్యాయురాలు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న అధికారి ఇంటికెళ్లారు. రూ.50వేలు ఇస్తుండగా.. రవీందర్‌ను పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# హైదరాబాద్ లో ఠాగూర్ ట్రీట్మెంట్

హైదరాబాద్: ఠాగూర్ సినిమాను ఎవరూ మరిచిపోరు. చనిపోయిన శవానికి ఎన్ని డబ్బులైనా ఇస్తాం బతికించుమంటే కార్పొరేట్ ఆస్పత్రి చేసిన నిర్వాకాన్ని మన చిరంజీవి కళ్లకు కట్టినట్టు చూపించాడు. ఇప్పుడే అదే సీన్ హైదరాబాద్ లో రిపీట్ అయ్యింది సినిమాను ఎవరూ మరిచిపోరు. చనిపోయిన శవానికి ఎన్ని డబ్బులైనా ఇస్తాం బతికించుమంటే కార్పొరేట్ ఆస్పత్రి చేసిన నిర్వాకాన్ని మన చిరంజీవి కళ్లకు కట్టినట్టు చూపించాడు. ఇప్పుడే అదే సీన్ హైదరాబాద్ లో రిపీట్ అయ్యింది. జూనియర్ వైద్యురాలి ప్రాణం తీసింది. ఆమె తరుపు వారు డబ్బులు కట్టకుంటే చికిత్స ఆపేసి అనంతరం చనిపోయినా కూడా బతికి ఉందని నాటకమాడి లక్షలు గుంజేసిన ఓ ఆస్పత్రి దారుణం వెలుగుచూసింది. పైసలు పీక్కుతునే ఈ కార్పొరేట్ ఆస్పత్రుల ఆగడాలు మరోసారి ఓ కుటుంబాన్ని చిదిమేశాయి.శవాలతోనూ పైసలు సంపాదించడం అంటే ఇదేనేమో. ఓ వైపు బిడ్డను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని చూసి జాలి చూపాల్సింది పోయి.. మిగిలిన డబ్బు కట్టి శవాన్ని తీసుకువెళ్లండని చెప్పడం ఆందోళనకు దారితీసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ పరిధిలో ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రి నిర్వాకంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కార్పొరేట్ ఆసుపత్రుల్లో పరిస్థితులను మరోసారి ఈ ఘటన చాటిచెప్పింది. అనారోగ్యానికి గురైన జూనియర్ డాక్టర్ నాగప్రియను ఆమె కుటుంబసభ్యులు హాస్పిటల్‌లో చేర్పించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. అప్పటికే ఆమెకు ట్రీట్మెంట్ కోసం ఫ్యామిలీ మెంబర్స్ రూ.3 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంకా రూ.4 లక్షలు బిల్లు పెండింగ్‌లో ఉందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. దీంతో ఆ డబ్బులు కట్టిన తరువాతనే డెడ్ బాడీ ఇస్తామని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. దీంతో బాధితులు ఎమ్మెల్యే గాంధీతో చెప్పించారు. అయినప్పటికీ ఆస్పత్రి యాజమాన్యం వినిపించుకోలేదు.అయితే.. ముందు రోజు అర్ధరాత్రి ఫోన్ చేసి రూ.మూడు లక్షలు కట్టాలని, లేదంటే ట్రీట్మెంట్ నిలిపివేస్తామంటూ ఆస్పత్రివర్గాలు నాగప్రియ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి తెలిపాయి. ఉదయాన్నే వారు అలా ఇలా సమకూర్చి మరో లక్ష పే చేశారు. కానీ.. ఆ తరువాత నాగప్రియ చనిపోయింది. మిగతా డబ్బు అంటూ ఆస్పత్రి వర్గాలు బెట్టు వీడలేదు.

# రోడ్లపై ధాన్యం పోయవద్దు

సిద్దిపేట: రంగదాంపల్లి రోడ్డులో కొంతమంది రైతులు రోడ్డుపై దాన్యం పోసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఏసీపీ మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి సంబంధిత రైతులతో మాట్లాడి రోడ్డుపై దాన్యం పోయవద్దని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోతున్నారు.

రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నిర్లక్ష్యం నీడలో అధికారుల పనితీరు

- జిల్లా పాలానాధికారి ఆకస్మిక తనిఖీలు... ప్రత్యేక సమీక్షలు సమావేశాలతో 24/7 కష్టపడుతున్నా
- అన్ని శాఖల్లో ఇంకా వీడని బద్ధకం...నిర్లక్ష్యం
- మంత్రి ఇలాకాలో కూడా అధికారుల తీరు మారదాయే

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా కోయ శ్రీహర్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుండి 24/7 విధులు నిర్వర్తిస్తూనే వున్నారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ, సమీక్షలు, సమావేశాలు, ఆకస్మిక తనిఖీలతో జిల్లాను జల్లెడ పడుతున్నారు. మండలం స్థాయి అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తూనే... విధుల్లో బాధ్యతలు లేని వారికి మెమోలు, సరెండర్లు, సస్పెండ్ లు చేస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ తన ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ఉన్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో మాత్రం వారి విధులు నిర్వహించడంలో చిత్తశుద్ధి కానరావడం లేదు కదా తోటి అధికారిని చూసి మారుదామనే ఆలోచన లేదు. సమయానికి జీతం డబ్బులు వస్తే సరిపోతుంది అనుకునే అధికారులు వున్నంతవరకు ఈ వ్యవస్థలో మార్పు రాదనే చెప్పాలేమో. ఈ నిర్లక్ష్యం ఖరీదు విద్యార్థుల ప్రాణం మీద కు వచ్చిన సంఘటన పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలం లోని కేజీబీవి హాస్టల్ లో జరిగింది. పర్యావరణ సంబంధిత సమస్యలా లేక ఆహారం కల్తీ తెలియని సందిగ్ధం. మొత్తానికి విద్యార్థులు కోలుకోవడం ఆనందమే అయినా జరిగిన పరిణామానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మళ్ళీ తల్లితండ్రులు పాఠశాలకు పంపాలంటే ఎన్నో భయాలు. హాస్టల్ పక్కనే ఉన్న డంపు యార్డు మూలంగా సమస్య వచ్చిందా మరే ఇతర కారణం ఏదైనా కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇక జిల్లా కేంద్రం మొదలు కొని మండలం, గ్రామ స్థాయి అధికారుల్లో విధుల నిర్వహణలో అశ్రద్ధ, బాధ్యత లేని తనం కనిపిస్తూనే ఉంటున్నాయి. వైద్య, విద్య, రెవెన్యూతోపాటు ప్రతి శాఖలో అవినీతి ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు సమయ పాలన లోపం. అధికారులు కార్యాలయాలకు ఎప్పుడు వస్తున్నారో... ఎప్పుడు వెళుతున్నారో తెలియని వైనం. అందులో పని చేసే అధికారికి క్రింద స్థాయి అధికారుల విషయమే పట్టింపు లేదు. తూతు మంత్రంగా డ్యూటీలు... మళ్ళీ బయట దందాలు... ఈ వ్యవహారం ముఖ్యంగా వైద్య, విద్యా శాఖలో ఎక్కువగా కనిపిస్తున్నది. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రి నడప రాదనే నిబంధనలను వారు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. బయట ప్రైవేట్ ఆసుపత్రి పెట్టి మరో డాక్టర్ తో మ్యానేజ్ చేస్తున్నారు. ఇక్కడి రోగులు అక్కడికి తరలించుకు పోవడంలో తెలివిని ఉపయోగిస్తూ తప్పించుకుంటున్నారు. ఇక విద్యా వ్యవస్థలో అధికారులు, ఉపాధ్యాయులు చాలా మంది రియల్, చైన్ మార్కెటింగ్ దందాలు విధుల సమయంలోనే చక్క బెడుతున్నారు. జిల్లాలోని పలు శాఖల్లో అధికారుల విదుల కోసం ప్రభుత్వం వారికి అద్దె ప్రతిపాదికన వాహనాలు కేటాయించారు. కానీ వారు వారి స్వంత వాహనాలు పెట్టుకోని దొంగ బిల్లు పెట్టి మోసాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కారు అసోసియేషన్ తరుపున ఓ జిల్లా అధికారిని సంప్రదిస్తే స్పందించక పోగా, వారిపై దురుసుగా మాట్లాడినట్లు సమాచారం. ఇంకా రెవెన్యూ, రవాణా శాఖ, సబ్ రిజిస్టర్, అబ్కారీ శాఖల్లో అయితే పట్ట పగ్గాల్లేని అవినీతి జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదేమో. కిరాణా షాపుల్లోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా, నిత్యం అటు గుండా వెల్లే అధికారులు చూసి చూడనట్లు ఉండే వైనం. రౌతు సక్రమంగా ఉన్నా, పని చేయని దొంగ గుర్రాలతో పని చేయించడం కష్టమేననే భావన పలువురిలో వ్యక్తమవుతున్నది. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి అధికారులు ఉంటే ఇక మండలం, గ్రామ స్థాయిల్లో చెప్పనలవి కానీ బాధలు. ఇటీవల మత్స్య శాఖలో కూడా చేప పిల్లల పంపిణి వ్యవహారంలో పలు అవినీతి ఆరోపణలు బలంగా వినిపించాయి. నిజాయితీగా పని చేసే అధికారులు లేకుండా పోతున్నారనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కాగా ఇటీవల విధుల నిర్వహణలో అశ్రద్ధ చూపుతున్న పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక పోలీస్ శాఖలో అయితే ఆపరేషన్ గరుడ పేరుతో ఎన్ని విజయాలు సాధించారో వారికే తెలియాలి. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ఎక్కువ శాతం పోలీస్ వ్యవస్థ సీసీ కెమెరాల జపంతోనే కాలం గడిచి పోతున్నది. జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల మండల కేంద్రాలు పదుల సంఖ్యలో పోలీస్ ఠాణాలు ఉన్నా దొంగలను పట్టుకునే స్థాయిలో లేకపోవడం శోచనీయని పలువురు బహిరంగానే పేర్కొంటున్నారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో జిల్లా కేంద్రంలో పలు దొంగతనాలు జరిగినా వాటి చేదనలో ఇంకా మీనమేషాలే నడుస్తున్నాయి. సివిల్ కేసుల్లో ఉత్సాహం చూపే పోలీసులు, ప్రజా సమస్యల పరిష్కారంలో తేలిపోతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంత చెప్పినా తక్కువే అవుతున్నది.

**రాష్ట్ర మంత్రి కేంద్రంగా ఉన్న జిల్లాలో కూడా నిర్లక్ష్యమేనా ...**

రాష్ట్ర మంత్రిగా దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కేంద్రంలోని మంథని నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అయినా అధికారులకు భయం, భక్తి లేకుండా పోతున్నది. విధులు నిర్వహణలో అదే నిర్లక్ష్యం. సమయ పాలన లేదు. స్థానికంగాఉండరు. ఇలాంటి వారికి కొంతమంది ఉన్నతాధికారులు వంత పాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా అధికారులు మారితే గాని వ్యవస్థలో మార్పు రాదనే భావన ప్రజలల్లో బలంగా నాటుకు పోయింది.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



కమాన్ పూర్: యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం లోని కుక్కలాగూడూరు జడ్పీఎన్ఎస్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్ మరియు ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సురేందర్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగని ధాన్యం కొనుగోళ్ల రచ్చ

నిజామాబాద్: తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల రచ్చ నడుస్తోంది. కొంటున్నామని ప్రభుత్వం.. రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని ప్రతిపక్షం మాటకు మాటతో డైలాగ్‌వార్‌కు దిగుతున్నాయి. వాస్తవానికి ధాన్యం కొనుగోళ్లు మాత్రం ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికే సగానికిపైగా వడ్లు ప్రైవేటుకు అమ్ముకున్నారు రైతులు. సెంటర్లు ఏర్పాటు చేశారే కానీ ఎక్కడా సరిగ్గా కొనుగోళ్లు జరగడం లేదు. దీనికి ప్రధాన కారణం మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ముందుకు రావడం లేదట. మిల్లర్లు చేతులెత్తేయడానికి ప్రభుత్వ పాలసీనే ప్రధాన కారణమంటున్నారు. ఈసారి ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీ స్కీమ్ పెట్టింది ప్రభుత్వం. మిల్లర్లు 5 నుంచి 20 శాతం వరకు బ్యాంకు గ్యారెంటీని ఇవ్వాలని చెప్పింది. ఏదో విధంగా బ్యాంకు గ్యారెంటీ ఇద్దామనుకున్నా..మరో కండిషన్‌కు మాత్రం మిల్లర్లు ఒప్పుకోవడం లేదు. సన్నధాన్యం కూడా కేంద్రం రూపొందించినట్లు అఓఖీ అంటే కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వాల్సిందేనని రూల్ పెట్టింది. క్వింటాల్ ధాన్యానికి అఓఖీ కింద 67 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్ దొడ్డు వడ్లకు కుదురుతుంది కానీ.. సన్న వడ్లకు వర్కౌట్ కాదని మిల్లర్లు చేతులెత్తేస్తున్నారు. తెలంగాణ సర్కారు చెప్పినట్లు సన్న వడ్లు తీసుకుంటే.. క్వింటాల్‌కు 58 నుంచి 60 కేజీల బియ్యం మాత్రమే ఇస్తామంటున్నారు మిల్లర్లు. సీఎంఆర్ విషయంలో ప్రభుత్వం ససేమిరా అంటోంది. మిల్లర్లు మాత్రం సీఎంఆర్ ఇవ్వాలంటే క్వింటాల్‌కు 300 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైస్ మిల్లింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందని వాపోతున్నారు. ఈ విషయం కొలిక్కి రాక.. ధాన్యం కొనుగోళ్లు పరిస్థితి గందరగోళంగా మారింది. దీనంతటికి సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహానే కారణమనే చర్చ జరుగుతోంది. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రతీ ఏటా విడుదల చేసే విధివిధానాలను కూడా ఈసారి చాలా ఆలస్యంగా రిలీజ్ చేశారు.ప్రతీ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారంలోనే గైడ్‌లైన్స్ ప్రకటిస్తారు. కానీ ఈసారి అక్టోబర్ 28న విధివిధానాలను విడుదల చేశారు. దీనికి తోడు ఈసారి ప్రకటిం చిన కండీషన్స్‌తో మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ససేమిరా అంటు న్నారు. ఇప్పటి వరకు సన్న ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి కమిషనర్ విడుదల చేసిన కండీషన్సే ప్రధాన కారణమమనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం కూడా పూర్తిగా కమిషనర్ డీఎస్ చౌహాన్ మీదనే డిపెండ్ అవుతోం దని..అందుకే గ్రౌండ్ రియాలిటీని అంచనా వేయలేకపో తోందన్న టాక్ వినిపిస్తోంది.ధాన్యం కొనుగోళ్ల విషయంలో పరిస్థితి చేయి దాటిపోతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కానీ ఇప్పటి వరకు మిల్లర్లు ప్రస్తావిస్తున్న సన్న ధాన్యం మిల్లింగ్ విషయంలో స్పష్టత రావడం లేదు. దాంతో కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం 40వేల టన్నులకు మించి ధాన్యం సేకరించలేదు. ప్రభుత్వం మాత్రం ఈసారి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తామని చెబుతోంది.పరిస్థితి ఇలానే ఉంటే.. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా సేకరించే పరిస్థితి ఉండదు. దీంతో ప్రభుత్వం చెప్పినట్లుగా రేషన్ కార్డుల మీద సన్న బియ్యం సప్లై కూడా కష్టమే అవుతుంది.

# మేము మంత్రులం కాదా మాకు వాడే అర్హత లేదా..?

## హెలికాప్టర్ కోసం లొల్లి

హైదరాబాద్: ఆదిలాబాద్ వెళ్లాలి హెలికాప్టర్ ఇవ్వండి లేదు సార్ ఇవ్వలేం అవునా మొన్న ఆ మంత్రికి హెలికాప్టర్ ఎలా ఇచ్చారు. అంటే నేను మీకు తక్కువగా కనపబడుతున్నానా. ఎవరు చెప్పారు మీకు నాకు హెలికాప్టర్ ఇవ్వొద్దని. అంటూ గోల పెడుతున్నారట కొందరు మంత్రులు. వాళ్లు మాత్రమే హెలికాప్టర్ ఎందుకు వాడాలి, మేము మంత్రులం కాదా, ప్రభుత్వ హెలికాప్టర్ వాడే హక్కు మాకు లేదా? అంటూ అధికారులను నిలదీస్తున్నారట.ఇది అటు ఇటు తిరిగి మంత్రుల మధ్య గ్యాప్ క్రియేట్ చేస్తుందట. విషయం సీఎం దృష్టికి వెళ్లడంతో సెట్ చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకీ ఈ హెలికాప్టర్ పంచాయితీ ఏంటి. మేము మంత్రులం కాదా, మాకు హెలికాప్టర్ వాడే అర్హత లేదా? ఉన్నది ఒక్కటే హెలికాప్టర్. సీఎం సహా 11మంది మంత్రులు ఏ లాంగ్ టూర్‌కు వెళ్ళినా ఆ హెలికాప్టర్‌ను వాడాలి. అయితే కొందరు మంత్రులకు హెలికాప్టర్ ఇచ్చి. మరి కొందరికి మాత్రం హెలికాప్టర్ ఇవ్వకపోవడంతో రచ్చ స్టార్ట్ అయిందట. ఇదేంటి మేము మంత్రులం కాదా..మాకు హెలికాప్టర్ వాడే అర్హత లేదా.. నాకు హెలికాప్టర్ ఇవ్వొద్దని నీకు ఎవరు చెప్పారు అంటూ అధికారుల మీద గుస్సా అవుతున్నారట మంత్రులు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం ప్రభుత్వ హెలికాప్టర్‌ను యూజ్ చేస్తున్నారు. సీఎం పర్యటనలు లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉంటే మంత్రులు ఉపయోగించే వెసులుబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఒక మంత్రి కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు కలసి. హైదరాబాద్‌కు దూరంగా ఉన్న జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావాల్సి వచ్చినప్పుడు హెలికాప్టర్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందట. అందుకు ప్రత్యేకంగా నిబంధనలు ఏమీ లేవని అధికారులు చెబుతున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లోనే వెళ్తున్నారు. కొన్ని కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు తరచూ హెలికాప్టర్‌ను వాడుతున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లోనే వెళ్తున్నారు. నలుగురైదుగురు మంత్రులు మాత్రమే రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడుకోవడం,మిగతా మంత్రులకు ఆ అవకాశం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం అవుతోందట. వెసులు బాటును బట్టి అత్యవసరం అయితే తప్ప, లేకపోతే మంత్రుల బృందం వెళ్లే ప్రత్యేక సందర్భాల్లో సర్కార్ హెలికాప్టర్‌ను ఉపయోగిస్తుంటారని అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమంది మంత్రులు సాధారణ ప్రభుత్వ కార్యక్రమాలకు, హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న జిల్లాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారట. వివక్ష చూపుతున్నారని ప్రోటోకాల్ అధికారులపై మంత్రుల గరం. మంత్రులు హెలికాప్టర్‌ను వాడుకునేందుకు ఎవరికి అభ్యంతరం లేదు. కానీ. కొందరికి మాత్రమే హెలికాప్టర్ ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయట. కొంతమంది మంత్రులు దూరంలో ఉన్న జిల్లాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా హెలికాప్టర్ ఇవ్వడం లేదని వాపోతున్నారట. దీంతో కొందరికి మాత్రమే హెలికాప్టర్‌లో వెళ్లే వెసులు బాటు కల్పించి, మిగతా వారి పట్ల వివక్ష చూపుతున్నారని ప్రోటోకా ల్ అధికారులపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌తో మంత్రుల్లో మార్పు? అంతేకాకుండా మిగతా మంత్రులు తరచూ హెలికాప్టర్ వాడుకోవడం, హైదరాబాద్ దగ్గర ప్రాంతాలకు కూడా హెలికాప్టర్‌లో వెళ్లడంపై ప్రజల్లో నూ తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయం కూడా వ్యక్తమవు తోంది. ఇదే విషయాన్ని ఓ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. అప్పటి నుంచి రెగ్యులర్‌గా హెలికాప్టర్ వాడే మంత్రులు కూడా ఇప్పుడు రోడ్డు మార్గంలోనే వెళ్తున్నారని తెలుస్తోంది. ఈ మార్పు నకు సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షనే కారణమా లేక ఇంకేదైనా రీజన్ ఉందా అన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. మొత్తానికి హెలికాప్టర్ విషయంలో మంత్రుల మధ్యవచ్చిన పొరపొచ్చాలకు పులిస్టాప్ పడినట్టేనని తెలుస్తోంది.

# హైదరాబాద్ రెస్టారెంట్లు కిచెన్ లో బొద్దింకలు..

హైదరాబాద్: ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరికి క్షణం తీరిక ఉండట్లేదు. కనీసం వండుకొని తినే తీరక కూడా చాలా మందికి ఉండదు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికి ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీపై ఆధారపడుతున్నారు. ఏదైనా తినాలనిపిస్తే చాలు ఠక్కున ఆర్డర్ పెట్టేస్తుంటారు. మరోవైపు సరదాగా వీకెండ్స్‌లో రెస్టారెంట్లకు వెళ్లాలని ప్లాన్ చేస్తుంటారు. ఒకప్పుడు రెస్టారెంట్ అంటే చాలు ఎగిరి గంతేసేవాళ్లు.. కానీ ఇప్పుడు హెటల్స్‌కి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇక హైదరాబాద్ బిర్యానీ అంటే ఇష్టపడని వారుండరు. అయితే ఈ బలహీనతను ఆసరగా చేసకుని పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన రెస్టారెంట్లు కుళ్లిన చికెన్, నాసిరకం మసాలాలతో చికెన్ బిర్యానీ పేరును పాడు చేస్తున్నారు.కొద్దిరోజులుగా హైదరాబాద్ హెటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాల్లో కళ్లు బైర్లు కమ్మే నిజాలు వెలుగుచూస్తున్నాయి. పలు రెస్టారెంట్లలో కుళ్లిపోయిన కూరగాయలు, కిచెన్‌లో బొద్ధింకలు, ఎలుకలు, ఫ్రిజ్‌లలో కుళ్లిపోయిన చికెన్, మటన్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎన్ని హోటల్స్ సీజ్ చేస్తున్నా, హోటల్స్‌పై కొరడా ఝులిపిస్తున్నా.. కల్తీ ఫుడ్ తిని ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా హోటల్స్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు.తాజాగా ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని హోటల్స్‌పై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. హైదరాబాద్‌లోని సంతోష్ నగర్‌లో పలు హోటల్స్‌పై దాడులు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. శ్రీరాఘవేంద్ర, ఉడిపి, సంతోష్ హోటళ్లలో తనిఖీలు చేశారు. వాటితో పాటు మూసాపేట్‌లోని కృతుంగ రెస్టారెంట్‌లోనూ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు.ఈ తనిఖీలలో కుళ్లిపోయిన కూరగాయలతో సిబ్బంది వంట చేస్తున్నట్లు గుర్తించారు అధికారులు. హోటల్స్ కిచెన్‌లో బొద్దింకలు ఉన్నట్లు తేల్చారు. దాంతో పాటు ఫంగస్ వచ్చిన అల్లం వంటలకు వాడుతున్నారని గుర్తించారు. గడువు దాటిన ఆహార పదార్థాలు వాడటంతో.. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముందుకు సాగని రైతు కమిషన్

హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. జీవో నెంబర్ 36తో దీన్ని ఏర్పాటు చేసి, కిసాన్ కాంగ్రెస్ నేత కోదండ రెడ్డిని చైర్మన్‌గా నియమించింది. భూ చట్టాల నిపుణుడు సునీల్‌తో సహా మరో ఆరుగురు సభ్యులుగా ఈ కమిషన్ ముందుకెళ్తోంది. మొదటి సమావేశం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో జరిగింది. అయితే, కమిషన్‌కు సంబంధించి అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. విద్యా కమిషన్‌కు వసతులు ఆగమేఘాలపై ఏర్పాటు కాగా, రైతు కమిషన్‌పై మాత్రం అశ్రద్ధ వహిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.బీఆర్‌కే భవన్‌లో కమిషన్ ఏర్పాటైంది కానీ, సరైన సౌకర్యాలు చేయలేదు సంబంధిత అధికారులు. కనీస వసతులు, కావాల్సిన సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్నారు సభ్యులు. చాంబర్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఉన్నతాధికారులు. ప్రస్తుతం చైర్మన్ కోదండ రెడ్డి కోసం ఒక చాంబర్ ఏర్పాటు చేయగా, అందులో వాష్ రూమ్‌కు డోర్ లేని పరిస్థితి. ఎవరైనా వాష్ రూమ్‌కు వెళ్లాలంటే మరొకరు దగ్గరలో నిలబడాల్సి వస్తోంది. వచ్చిన గెస్టులు దీన్ని చూసి షాక్ అవుతున్నారు. ఈ పరిస్థితి చూసి బాధ్యతలు తీసుకోడానికి సభ్యులు వెనుకాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోంది.బాధ్యతలు తీసుకున్న మెంబర్లు చాంబర్ల లేక చైర్మన్ రూమ్‌లోనే కూర్చుంటున్నారు. ఈ పరిస్థితి చూసి రాములు నాయక్ తనకు పదవి వద్దని అంటున్నట్టు సమాచారం. ఓవరాల్‌గా ఈ వ్యవహారం చూశాక, అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే, కిందిస్థాయిలో అధికారులు నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్‌కు కమిషన్ ఏర్పాటు ఇష్టం లేదనే టాక్ వినిపిస్తోంది. అందుకే, కమిషన్ ఏర్పాటుపై జీవో ఇవ్వడానికి ఈయన మొదట్లో ఆలస్యం చేశారని అనుకుంటున్నారు.రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటోంది ప్రజా ప్రభుత్వం. ఇప్పటికే రుణమాఫీ అందించి ఎన్నో కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. వారి అవసరాల కోసం ప్రభుత్వం రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తే, అధికారులు మాత్రం దీన్ని పెత్తనంగా భావిస్తున్నారు. అందుకే, పైసా కూడా వ్యవసాయ శాఖ నుండి విడుదల కావడం లేదట. దీంతో సొంత ఖర్చులతోనే టీ, స్నాక్స్ తెప్పించుకుంటున్నారు సభ్యులు. అంతేకాదు, సొంత మనుషులనే సిబ్బందిగా వాడుకుంటున్నారట. ఈ ఇష్యూని సీఎం దృష్టికి తీసుకెళ్లే పనిలో కమిషన్ చైర్మన్, సభ్యులు ఉన్నారురైతు కమిషన్‌పై సీఎం రేంత్ రెడ్డి ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారు. రైతుల పట్ల ఉన్న ప్రేమతో దీన్ని ఏర్పాటు చేశారు. కానీ, వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా వారిలో మార్పు రావాలి. నిజానిజాలు బయటకు తీసుకొస్తుంది. జాగ్రత్త ఆఫీసర్స్.

# లైంగిక కేసులు రద్దు చేయడం కుదరదు

తేల్చి చెప్పిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: లైంగిక ఆరోపణల కేసుల్లో ఇష్టానుసారం కేసుల రద్దుకు వీలు లేదని సుప్రీం తేల్చి చెప్పింది. బాధితులు ప్రాణాలతో బయటపడిన సందర్భాల్లో.. నిందితులు, బాధితుల కుటుంబ సభ్యుల మధ్య రాజీ ఆధారంగా.. కేసులను రద్దు చేయడం కుదరదని సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు కొన్ని కేసుల్లో నిందితులు, బాధితులు మధ్య తలెత్తే వివాదంలో రాజీ పడితే.. ఆయా కేసులు రద్దు చేసుకునేందుకు వీలవుతుంది. అయితే.. క్రిమినల్ కేసుల్లో ఇలాంటి అవకాశం లేదు. అయితే కొన్ని సందర్భాల్లో.. కోర్టులు వాటికున్న విచక్షణాధికారాన్ని వినియోగించుకుని.. కొన్ని కేసుల్ని రద్దు చేస్తుంటాయి. కానీ.. ఇకపై అలా చేయడానికి వీలు లేదన్న సుప్రీం ధర్మాసనం తాజా ఆదేశాలతో.. దేశంలోని అనేక కేసులకు ఈ తీర్పు మార్గనిర్దేశం కానుంది.ఇదే అంశంపై రాజస్థాన్ హైకోర్టు వెలువరించిన ఓ తీర్పుపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం.. రాజస్థాన్ హైకోర్టు తీర్పును రద్దు చేసింది. లైంగిక ఆరోపణలు నమోదైన తర్వాత, బాధితులు ప్రాణాలతో బయటపడిన సందర్భాల్లో నిందితులు, బాధితుల మధ్యలో రాజీ ద్వారా ఆయా కేసులను ఉపసంహరించుకోవడం వీలవదని స్పష్టం చేసింది. ఈ మేరకు.. సీటీ రవి కుమార్, పీవీ సంజయ్ కుమార్ లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఇలాంటి కేసుల్లో ఇంప్లీడ్ ఆర్డర్‌ను రద్దు చేస్తామని, కానీ.. ఎఫ్ఐఆర్(, క్రిమినల్ ప్రొసీడింగ్‌లను చట్ట ప్రకారం కొనసాగిస్తామని వెల్లడించింది.రాజస్థాన్ లో 15 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడో వ్యక్తి. దాంతో.. అతనిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరుగుతున్న తరుణంలో.. నిందితులు ఆ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. బాధిత బాలిక కుటుంబంతో రాజీ కుదుర్చుకున్నామని, తమపై కేసుల విచారణను కొట్టి వేయాలని అభ్యర్థించారు. దానిపై విచారణ చేపట్టిన రాజస్థాన్ హైకోర్టు.. తనకున్న సెక్షన్ 482 సీఆర్ పీసీ (అతీఖఅ) విచక్షణాధికారాన్ని వినియోగించి.. నిందితులపై నమోదైన క్రిమినల్ కేసుల్ని రద్దు చేసింది. ఈ వ్యవహారంతో హైకోర్టులు సైతం.. లైంగిక ఆరోపణలు, మహిళలు, చిన్నారులపై పాల్పడే అఘాయిత్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, కోర్టులు సైతం విచక్షణతో నిర్ణయాలు తీసుకోవాలని సుప్రీం సూచించినట్లు స్పష్టమవుతుందని సామాజిక కార్యకర్తలు అంటున్నారు. కోర్టులు సైతం.. అన్ని విషయాల్లో తమ విచక్షణాధికారాలను వినియోగించకుండా, సందర్భానుసారం.. సుప్రీం కట్టడి చేసినట్లు స్పష్టమవుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పలు హోటళ్లలో తనిఖీలు..నోటీసుల జారీ

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ లోని హోటల్స్, రెస్టారెంట్స్ పై జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారుల నాన్ స్టాప్ దాడులు నిర్వహించారు. మూసాపేట్ కృతుంగ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేసారు. కిచెన్ లో ఎలుకలు, బొద్దింకలు ఉన్నట్లు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని నిర్ధారించారు. కుళ్లిన చికెన్ ను కృతుంగ హోటల్ నిర్వాహకులు. రోజుల తరబడి ఫ్రిజ్ లో నిల్వ ఉంచారు.ష మరోవైపు, ఓల్డ్ సిటీ సంతోష్ నగర్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర, ఉడిపి, సంతోష్ డాబా రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు జరిపారు. హోటల్స్ కిచెన్ లో బొద్దింకలు గుర్తించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేస్తున్నారు. ఫంగస్ వచ్చిన అల్లం ను స్టోర్ రూమ్ లో గుర్తించారు. ఆహార పదార్థాల్లో మోతాదుకు మించి ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నారు. కిచెన్ లో అపరిశుభ్రమైన వాతావరణం వుంది. దాంతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. ఆహార భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే క్రిమినల్ కేసులు పెడతామంటూ హెచ్చరించారు.

# భారత్ కు బాసటగా అగ్రరాజ్యం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ తన సమీప ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలపై విజయం సాధించారు. అధ్యక్షుడిగా విజయం సాధించిన నేపథ్యంలో త్వరలో ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచిన తర్వాత.. ప్రపంచం మొత్తం అతడి పరిపాలన ఎలా ఉండబోతుందో అంచనా వేస్తోంది. ఈ క్రమంలో భారత మీడియా కూడా ట్రంప్ పరిపాలించే విధానంపై విశ్లేషణ చేసింది. ముఖ్యంగా అమెరికా ? భారత సంబంధాలు ఎలా ఉంటాయోనని ఒక అంచనా వేసింది. ఎన్నికల ప్రచారం సమయంలో " అమెరికాకు సంబంధించి ఫారిన్ అఫైర్స్ ను పునరుద్ధరిస్తామని" ట్రంప్ పదే పదే ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైన తర్వాత.. తమ దేశానికి సంబంధించిన ప్రయోజనాల విషయంలో ట్రంప్ విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా ఇరాన్ అణు ఒప్పందం, పారిస్ వాతావరణ ఒప్పందం అందులో ముఖ్యమైనవి. ఇక కీలకమైన అంతర్జాతీయ ఒప్పందాలను కూడా ట్రంప్ వివిధ దేశాలతో కుదుర్చుకున్నారు. కొన్ని దేశాలతో స్నేహపూర్వకంగా మెలిగారు. మరికొన్ని దేశాలతో యుద్ధ వాతావరణం కొనసాగించారు. అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఏ విధానాన్ని అయినా సరే ట్రంప్ తోసిపుచ్చారు. ఇప్పుడు మళ్లీ అమెరికాను అగ్ర పథం లో నిలబెడదామని ట్రంప్ ఎన్నికల సమయంలో పదేపదే వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మరొకసారి అమెరికా అధ్యక్షుడైన తర్వాత.. భారతదేశంలో సహా ఇతర దేశాలతో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందాలపై ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దౌత్యం, వలసలు, వాణిజ్యం, సైనిక సహకారం వంటివి ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం. భారత్ అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఎన్నో సంవత్సరాల నుంచి సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల అమెరికా నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే ఉత్పత్తులపై అత్యధిక సుంకాలను విధిస్తున్నారని ట్రంప్ మండిపడ్డారు. తాము కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదే విధంగా వసూలు చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ జాబితాలో భారత్ కు మినహాయింపు లభించే అవకాశం ఉండకపోవచ్చు.. భారత్ గొప్ప దేశమని, మిత్ర దేశమని, మోడీ తనకు మంచి మిత్రుడని, గొప్ప నాయకుడని ట్రంప్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో పన్నుల విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ఎలా వ్యవహరిస్తారు అనే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. మన దేశం నుంచి అమెరికాకు ఉద్యోగాల నిమిత్తం అనేకమంది వెళ్తుంటారు. హెచ్ -1 బీ వీసాల మీదుగా వారు అమెరికాకు వెళ్తుంటారు. మన దేశానికి చెందిన ఐటీ కంపెనీలు ఇలా అమెరికాకు పంపిస్తుంటాయి. ఈ విధానాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అమెరికా జీతాలతో సమానంగానే హెచ్ 1 బీ వీసా దారులకు ఇవ్వాలని ప్రతిపాదన వచ్చింది. అమెరికా భారత్ మధ్య సైనిక ఒప్పందాలు ఎప్పటినుంచో ఉన్నాయి. బైడన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఏరోస్పేస్ కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇవే కాకుండా క్రిటికల్ అండ్ ఎమర్జిం గ్ టెక్నాలజీ ఒప్పందం కూడా రెండు దేశాల మధ్య జరిగింది. అమెరికా అధ్యక్షుడిగా ఎవరున్నప్పటికీ పసిఫిక్ ప్రాంతంలో చైనా ను నిలువరిం చడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. రెండు దేశాల మధ్య సైనిక సహకారం కొనసాగే అవకాశం కనిపిస్తోంది. రెండు దేశాల ఉమ్మడి లక్ష్యానికి క్వాడ్ కూటమి కూడా సహకరించే అవకాశం కనిపిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక సందర్భాల్లో తన వాణి వినిపించిన ట్రంప్.. పాకిస్తాన్ తో చేస్తున్న పోరాటంలో భారత్ కు సహకరించవచ్చని తెలుస్తోంది.

# కేటీఆర్ ఎందుకు అలా...

హైదరాబాద్: రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా ఉంటాం. వసూళ్ల కోసమే రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారు' అని నిన్న కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏదైనా దూరం అయితేనే తెలుస్తుందన్నట్లు.. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశంలో కేటీఆర్ ఇలా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా ఉంటాం. వసూళ్ల కోసమే రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారు' అని నిన్న కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏదైనా దూరం అయితేనే తెలుస్తుందన్నట్లు.. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశంలో కేటీఆర్ ఇలా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచింది. బీఆర్ఎస్ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నట్లు ఆయన మాట్లాడుకొచ్చారు. బీఆర్ఎస్ లేకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన మాటల ద్వారా చెప్పకనే చెప్పారు. మార్పు కోసం అంటూ కాంగ్రెస్ ను గెలిపిస్తే ఎలాంటి మార్పులు వచ్చాయో చూస్తున్నారు కదా అని వ్యాఖ్యలు చేయడం చర్చకు దారితీసింది. ఈ వ్యాఖ్యలతో ఆందోళనలు చేస్తున్న వారిలో మరో రకం చర్చ మొదలైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ ఆందోళనలు జరిగాయి కదా.. మరి వాటి గురించి అప్పుడు ఎందుకు పట్టించుకోలేదు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న ఆందోళనలకు ఎక్కడి నుంచో వచ్చి ఎందుకు మద్దతు తెలుపుతున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గ్రౌండ్ లెవల్‌లో ఆ పరిస్థితి ఉన్నదా అన్నది ఎవరూ క్లారిటీగా చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే.. నిన్న ఆటో డ్రైవర్ల మహాధర్నా కార్యక్రమానికి హాజరైన కేటీఆర్‌కు చేదు అనుభవం ఎదురైంది. అక్కడికి వెళ్లిన కేటీఆర్‌ను ఆటోడ్రైవర్లు నిలదీశారు. పిలవకుండా ఎలా వచ్చారంటూ అవమానించారు. దాంతో కేటీఆర్ ఖంగుతిన్నారు. మహాలక్ష్మి స్కీమ్ వల్ల నష్టపోతున్నామని ఆటోడ్రైవర్లు ఈ ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. అయినప్పటికీ వారికి మద్దతు తెలుపుతానంటూ కేటీఆర్ మరీ ఆటోలో వచ్చారు. కానీ.. కేటీఆర్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. కేటీఆర్ కొన్ని దురుసు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడున్న సందర్భాల్లో సమావేశాలకు పిలిచినా పిలవకపోయినా అన్నింటికీ హాజరవుతున్నారు. దాంతో నిన్న అనూహ్యంగా ఆటోడ్రైవర్ల నుంచి నిరసన వ్యక్తం కావడంతో ఆయన ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. అయితే.. కేటీఆర్ హాజరైన ప్రతి సమావేశాల్లోనూ దురుసుగా మాట్లాడుతున్నారన్న టాక్ ఉంది. ఎదుట వారిని కించపరిచేలా మాట్లాడుతున్నారన్న అభిప్రాయమూ వ్యక్తం అవుతోంది. ఎవరు ఆందోళనలు చేస్తున్నా వారి దగ్గరకు అవే మాటలు మాట్లాడుతున్నారని అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. మార్పు కోరుకొని ఇప్పుడు ఏం సాధించారని ఎక్కడికెళ్లినా ప్రశ్నిస్తున్నారు. అయితే.. ఆందోళనలు గత ప్రభుత్వ హయాంలోనూ చేశారు. ఇప్పుడూ కొనసాగిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతీ ప్రభుత్వంలో కూడా ఏవో వర్గాలు రోడ్డెక్కుతూనే ఉంటాయి. అయితే.. అది ప్రభుత్వ వైఫల్యం అని చెప్పకనే తప్పదు. అంటే బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసినప్పుడు కూడా అది ప్రభుత్వ వైఫల్యాలే కదా. దాంతో ఇప్పుడూ అదే చేస్తున్నారు. ఇది కాస్త కేటీఆర్‌కు తెలియకుండా పోయింది. దానిని గుర్తించకుండా కేటీఆర్ మాత్రం ఎక్కడ పడితే అక్కడకు ఆందోళనలకు హాజరుకావడం ఇప్పుడు ఆందోళనకు గురిచేస్తోంది. అటు పార్టీ కేడర్ కూడా కేటీఆర్ తీరుపై అసంతృప్తితో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పిలవకుండా ఆందోళనలకు వెళ్లడంపైనా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని వినిపిస్తోంది. కేటీఆర్ వైఖరిని సైతం తప్పుపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికైనా కేటీఆర్ తన వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# తెలంగాణలో మందుబాబులకు ఇబ్బందులు

హైదరాబాద్: తెలంగాణలో మందుబాబులకు ఇబ్బందులు తలెత్తాయి. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మద్యం డెలివరీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారానే డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా, బిల్లింగ్ ప్రక్రియ జరుగుతోంది. కానీ సర్వర్లు మొరాయిస్తుండటంతో మద్యం సరఫరాకు నాడు బ్రేకులు పెడ్డాయి. టెక్నికల్ ప్రాబ్లం వల్ల అటు డీలర్లు డిపోల నుంచి మద్యం తెచ్చుకోలేకపోతున్నారు. ఇటు మందుబాబులకు కొన్ని ప్రాంతాల్లో తమకు కావలసిన బ్రాండ్లు దొరకడం లేదు. కొన్ని బ్రాండ్ల మద్యం ఇదివరకే అయిపోనట్లు సమాచారం. కనీసం రాత్రిలోపు అయినా సర్వర్ల సమస్య పరిష్కారం అయితే తెలంగాణలో మద్యం సరఫరా మళ్లీ మొదలవుతుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మందు బాబులకు త్వరలోనే భారీ షాక్ తగలనుంది. ప్రభుత్వానికి అదనపు ఆదాయం కోసం ఎక్సైజ్ శాఖ త్వరలో మద్యం ధరలు పెంచడానికి ప్లాన్ సిద్ధం చేస్తోందని ప్రచారం కావడం తెలిసిందే. ఒక్కో బీరుపై దాదాపు రూ. 20 వరకు ధర పెంచుతారని, అదే విధంగా లిక్కర్ బాటిల్స్ పై గరిష్టంగా 70 రూపాయల వరకు పెంచే అవకాశం కనిపిస్తోంది. కొత్తగా సవరించనున్న మద్యం ధరలతో తెలంగాణ ప్రభుత్వానికి అదనపు ఆదాయం నెలకు రూ. 1000 కోట్ల వరకు సమకూరేలా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ఇటీవల మద్యం విక్రయాలతో తెలంగాణ దేశంలో అగ్ర స్థానంలో నిలవడం తెలిసిందే. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ వెల్లడించిన సర్వే ప్రకారం.. గత ఏడాది తెలంగాణలో సగటున ఒక వ్యక్తి మద్యం కోసం రూ. 1,623 ఖర్చు చేశారు. ఏపీలో సగటున రూ. 1,306, పంజాబ్ లో రూ. 1,245, ఛత్తీస్ గఢ్ లో రూ. 1,227 ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

# గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి కృషి

## – ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం

నసురుల్లాబాద్ :గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆదారించే ఆలయాలకు ఇతర మతాలకు చెందిన ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి తీరా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో పరిశ్రమల చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గ్రామ దేవతల ఆలయాలు నిర్మించుకోవడం ఎంతో శుభసూచకమని ఆయన వెల్లడించారు. గ్రామ దేవతలు ఆలయాలు గ్రామంలో ఉంటే ఆ గ్రామానికి ఇలాంటి కీడు జరగదని ఆ గ్రామం పచ్చని పంటలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లో మతాలకు అతీతంగా అందరూ ఆలయాలు, మసీదులు, చర్చిలు నిర్మించుకుంటున్నారని వాటి అభివృద్ధి



కోసం తన వంతు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లో మతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మైలారం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా పోచారం మైలారం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్. మాజీ ఎంపీపీ పాల్త్య విఠల్, మైలారం గ్రామం ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒరెయ్ రిజ్వాన్..ఇంత వెధవ్వేంట్రా! ప్రత్యర్థిని అడిగి రివ్యూకి వెళ్తారా?

ఆస్ట్రేలియా – పాకిస్థాన్ మధ్య జరుగుతున్న రెండో వన్డేలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ చేసిన పని నెట్టింట వైరల్‌గా మారింది. ప్రత్యర్థిని సమీక్షకు వెళ్లిన రిజ్వాన్.. థర్డ్ అంపైర్ నిర్ణయం చూసి నోరెళ్లబెట్టాడు. మరోవైపు రిజ్వాన్ తెలివి తక్కువ పనిని చూసి వ్యాఖ్యాతలు పొట్టచెక్కలయ్యేలా నవ్వారు. అసలేం జరిగిందంటే.. 34వ ఓవర్‌లో నసీమ్ షా వేసిన బౌన్సర్‌ను ఆడమ్ జంపా షాట్‌కు ప్రయత్నించాడు. కానీ అది మిస్ అయ్యింది. అంపైర్ వైడ్‌గా ప్రకటించాడు. అయితే అది ఔట్ అంటూ పాకిస్థాన్ కెప్టెన్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ అపీల్ చేశాడు. రిజ్వాన్ కాకుండా మరే ఇతర పాక్ ఆటగాడు అంత నమ్మకంతో అపీల్ చేయలేదు. 'నీకు ఏమైనా వినపడిందా...' అంటూ రిజ్వాన్ బౌలర్ దిశగా నడుస్తూ జంపాను అడిగాడు. దానికి 'నువ్వు అన్నింటికి అపీల్ చేస్తున్నావ్?' అని జంపా బదులిచ్చాడు. 'అయితే దీనికి రివ్యూ తీసుకోమంటావా' అని రిజ్వాన్ అడిగాడు. తనకి పోయేంది ఏముంది అన్నట్లుగా జంపా.. 'హ, నువ్వు తీసుకోవచ్చు' అని సలహా ఇచ్చాడు. ఆ తర్వాత రిజ్వాన్ రివ్యూని కోరాడు. ఆ బంతిని సమీక్షించిన థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. దీంతో పాకిస్థాన్ ఓ రివ్యూ కోల్పోయింది. రిజ్వాన్ నోరెళ్లబెట్టాడు.



కాగా, రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 35 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. ఆడమ్ జంపా (18బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు. స్టీవ్ స్మిత్ (35బీ 48 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో హారిష్ రవూఫ్ అయిదు వికెట్లు, షాహిన్ అఫ్రిది మూడు వికెట్లు పడగొట్టాడు. నసీమ్ షా ఒక్క వికెట్ తీశాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్ క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆసీస్‌ను తక్కువ స్కోరుకు కట్టడిచేసింది.

# తొలి టీ20కి భారీ అడ్డంకి!

స్వదేశంలో టెస్టు సిరీస్‌ను 0–3తో కోల్పోయిన టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. దక్షిణాఫ్రికాలో దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాభవాన్ని చవిచూసిన రోహిత్ సేన తుదిజట్టులోని ఏ ఆటగాడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఆడట్లేదు. సూర్యకుమార్ సారథ్యంలో యువ బృందం సఫారీలతో తలపడనుంది. ఇక దక్షిణాఫ్రికాపై ఓవరాల్‌గా భారత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇరు జట్లు ఇప్పటివరకు 27 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 15 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. చివరిసారి టీ20 వరల్డ్ కప్‌లో భారత్– దక్షిణాఫ్రికా తలపడ్డాయి. ఆ తర్వాత ఇరు జట్లు పోటీపడటం ఇదే ప్రథమం. కాగా, ఈ సిరీస్‌ను ఆదాయం కోసం ఇటీవల షెడ్యూల్ చేశారు. దక్షిణాఫ్రికా బోర్డును ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

పిచ్ ఎలా ఉంటుందంటే?

తొలి టీ20 డర్బన్ వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలో ఉండే మందకొడి పిచ్‌లలో ఇది ఒకటి. అయితే గత కొంత కాలంగా ఇది స్లో వికెట్‌గా కొనసాగట్లేదు. భారీ స్కోర్లకు డెన్‌గా మారింది. గత ఏడు మ్యాచ్‌ల్లో ఇక్కడ తొలి ఇన్నింగ్స్‌లో ఇక్కడ సగటు స్కోరు 184. అయితే ఈ మైదానంలో సౌతాఫ్రికాకు చేదు జ్ఞాపకాలు ఉన్నాయి. గతేడాది ఇదే వేదికగా ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ జరగ్గా దక్షిణాఫ్రికా వైట్‌వాష్‌కు గురైంది.

మ్యాచ్‌కు వర్షం ఆటంకం



తొలి టీ20కి వరుణుడు ఆటంకం కలిగించేలా ఉన్నాడు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం 40 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. 2023 డిసెంబర్‌లో డర్బన్ వేదికగానే భారత్ ఆడాల్సిన టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వరుణుడు ధాటికి కనీసం టాస్ కూడా పడలేదు.

తుది జట్టు వివరాలు (అంచనా)

భారత్: సంజు శాంసన్, అభిషేక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, రమన్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్.

సౌతాఫ్రికా: రీజా హెండ్రిక్స్, రికెల్టన్, ఎయిడెన్ మార్క్‌రమ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, మార్కో జేన్సన్/గెరాల్డ్ కొయెట్జీ, ఆండిలే సిమెలన్, పీటర్, కేశవ్ మహరాజ్, బార్టమన్.

# పాకిస్థాన్ చేతిలో ఘోర ఓటమికి అదే కారణం: ప్యాట్ కమిన్స్

అడిలైడ్ వేదికగా శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కంగారూల గడ్డపై ఏడేళ్ల తర్వాత తొలిసారి గెలుపు రుచి చూసింది. మరోవైపు ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ఆల్‌రౌండ్ షోతో ఆసీస్‌ను చిత్తుగా ఓడించింది. తొలి వన్డేలో ఆస్ట్రేలియా నెగ్గిన సంగతి తెలిసిందే.

మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 35 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. స్టీవ్ స్మిత్ (35బీ 48 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో హారిష్ రవూఫ్ అయిదు వికెట్లు, షాహిన్ అఫ్రిది మూడు వికెట్లు పడగొట్టాడు. నసీమ్ షా ఒక్క వికెట్ తీశాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్ క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆసీస్‌ను తక్కువ స్కోరుకు కట్టడిచేసింది. అనంతరం ఛేదనకు దిగిన పాకిస్థాన్ 26.3 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.

సయిమ్ అయుబ్ (82బీ 71 బంతుల్లో, 5 ఫోర్లు, 6 సిక్సర్లు), అబ్దుల్లా షఫికి (64 నాటౌట్‌బీ 69 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తాచాటారు. బాబర్ అజామ్ (15 నాటౌట్‌బీ 20 బంతుల్లో, 1 సిక్సర్) పరుగులు చేశాడు. ఆడమ్ జంపా అయుబ్‌ను ఔట్ చేశాడు. షఫికి నిలకడగా పరుగులు సాధించగా, అయుబ్ ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముచ్చటైన బౌండరీలతో, కళ్లుచెదిరే సిక్సర్లతో





అలరించాడు.

కాగా, మ్యాచ్ అనంతరం ఓటమిపై ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్పందించాడు. బ్యాటింగ్‌లో వైఫల్యమే తమ ఓటమికి కారణమని చెప్పాడు. పాక్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేశారని, అయితే తాము కాస్త మెరుగైన స్కోరు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఎటాకింగ్ బౌలింగ్, ఫీల్డింగ్‌తో స్కోరును కాపాడుకోవడానికి ప్రయత్నించామని, కానీ అది జరగలేదని తెలిపాడు. ఇక మూడో వన్డే సారథి బాధ్యతలు జోష్ ఇంగ్లిస్‌కు అప్పగిస్తున్నానని, భారత్‌తో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతామని కమిన్స్ పేర్కొన్నాడు. నవంబర్ 22 నుంచి మొదలయ్యే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం మెరుగైన ప్రాక్టీస్ చేస్తామని అన్నాడు.

# ఆర్సీబీకి గుడ్ న్యూస్

మహిళల ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు శుభవార్త. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ ఎల్లిస్ పెర్రీ మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగుతుంది. బీబీఎల్‌లో సిడ్నీ సిక్సర్స్‌కు ప్రాతనిథ్యం వహించే పెర్రీ.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో, బంతితో ఇరగదీసింది. డబ్ల్యూబీబీఎల్ 2024 సీజన్‌లో పెర్రీ ఇప్పటివరకు చేసిన స్కోర్లు ఇలా ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో 39 బంతుల్లో 81 పరుగులు చేసి రెండు వికెట్లు తీసిన పెర్రీ.. రెండో మ్యాచ్‌లో 28 బంతుల్లో 54 పరుగులు చేసి రెండు వికెట్లు తీసింది. మూడో మ్యాచ్‌లో 25 బంతుల్లో అజేయమైన 31 పరుగులు చేసిన పెర్రీ.. ఓ వికెట్ పడగొట్టింది. నాలుగో మ్యాచ్‌లో 62 బంతుల్లో 86 పరుగులు చేసిన పెర్రీ.. తాజాగా జరిగిన ఐదో మ్యాచ్‌లో 44 బంతుల్లో అజేయమైన 48 పరుగులు చేసి ఓ వికెట్ తీసింది. ఓవరాల్‌గా పెర్రీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో 100 సగటున, 152.28 స్ట్రయిక్‌రేట్‌తో మూడు హాఫ్ సెంచరీల సాయంతో 300 పరుగులు చేసింది. అలాగే ఆరు వికెట్లు తీసింది. మహిళల ఐపీఎల్ ప్రారంభానికి ముందు పెర్రీ సూపర్ ఫామ్ ఆర్సీబీకి శుభ శకునమని చెప్పాలి. పెర్రీ గత ఐపీఎల్ సీజన్‌లోనూ బ్యాట్‌తో పాటు బంతితోనూ ఇరగదీసింది. పెర్రీ 2024 సీజన్‌లో లీడింగ్ రన్ స్కోరర్‌గా (9 మ్యాచ్‌ల్లో 347 పరుగులు) నిలిచి బౌలింగ్‌లో ఏడు వికెట్లు తీసింది. కాగా, మహిళల ఐపీఎల్ 2025 సీజన్ వచ్చే



ఏడాది మార్చిలో జరగనుంది. ఈ సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్ ప్రక్రియ నిన్నటితో ముగిసింది. లీగ్‌లోని ఐదు ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాలను వెల్లడించాయి. అలాగే తాము రిలీజ్ చేసిన పేర్లను కూడా ప్రకటించాయి.

డబ్ల్యూపీఎల్ 2025 సీజన్ కోసం? ఆర్సీబీ రిటైన్ చేసుకున్న ప్లేయర్లు వీళ్లే..

స్మృతి మంధన (కెప్టెన్), సబ్బినేని మేఘన, రిచా ఘోష్, ఎల్లిస్ పెర్రీ, జార్జియా వేర్హమ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభన, సోఫీ డివైన్, రేణుకా సింగ్, సోఫీ మోలినెక్స్, ఏక్తా బిస్త్, కేట్ క్రాస్, కనిక అహుజా, డానీ వాట్ (యూపీ నుంచి ట్రేడింగ్)

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**